అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 244 | 15-10-2025 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## రిజర్వేషన్లు బీసీల హక్కు

- ఎవరి దయాదాక్షిణ్యాలతో ఇచ్చేవి కావు
- కొన్ని పార్టీలవి రెండు నాల్కల ధోరణి
- తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం



2 లో..

రిజర్వేషన్లు బీసీల హక్కు అని, ఎవరి దయా దాక్షిణ్యాల మీద ఇచ్చేవి కాదని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదం డరాం అన్నారు. జనాభా దామాషా పద్ధతిలో వారికి రావాల్సిన హక్కు ఉందన్నారు. ఎంతో కాలంగా వారు రాజకీయంగా అవకాశాలు అందిపుచ్చుకోలేక పోతున్నారని అన్నారు. రిజర్వేషన్లు మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం చూపగలవని అన్నారు.

### జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్‌కు
## గుణపాఠం తప్పదు

మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరిక



2 లో..

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో భారత రాష్ట్ర సమితి గూబ గుయ్యిమనేట్లు ఓటర్లు తీర్పు ఇవ్వబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ ఉప ఎన్నికలో ఆ పార్టీ చిరునామా గల్లంతవుతుందని జోస్యం చెప్పారు. పదేళ్లలో ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్‌లో ఏం అభివృద్ధి జరిగిందో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఓడగొట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బుద్ధి చెప్పారు.

### తుమ్మల, పొన్నంలకు
## మానవత్వం ఉందా

మాగంటి సునీతను అవమాన పరుస్తారా మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాస గౌడ్



2 లో..

మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లకు మానవత్వం ఉందా? వాళ్లు మనుషులేనా? అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఆడబిడ్డ అయిన మాగంటి సునీతను అవమానించడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

2



## హర్యానాలో మరో పోలీస్ అధికారి ఆత్మహత్య

చనిపోయిన పూరన్ కారణమంటూ సూసైడ్ లేఖ

హరియాణాలో ఇటీవల సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ బలవన్మరణానికి పాల్పడటం తీవ్ర కలకలం సృష్టించిన సంగతి మరవక ముందే...తాజాగా మరో పోలీసు అధికారి తనను తాను తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడటం చర్చనీయాంశంగా మారింది.

### పూరన్ ఆత్మహత్యపై
## సత్వర దర్యాప్తు

- ఉన్నతస్థాయిలో కూడా దళితులకు స్వేచ్ఛ కరవు
- పూరన్ కుటుంబ సభ్యులకు రాహుల్ పరామర్శ

2 లో..



హరియాణాలోని సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారణమైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పూరన్ కుమార్ కుటుంబాన్ని కలిశారు. ఈ సందర్భంగా పూరన్‌కు నివాళులర్పించిన ఆయన.. బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు.

### సుప్రీంలో అనుకూల
# తీర్పు రావచ్చు

2 లో..



- హైకోర్టు తీర్పు తమకు నిరాశ కలిగించింది
- ఎస్ఎల్‌పి విచారణ వచ్చే ఛాన్స్
- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి

పాత పద్ధతిలోనే ఎన్నికలు వెళ్లాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు బాధాకరమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు.

## నీటిపాదరుదల శాఖలో కుదుపు

### 106 మంది ఇంజనీర్ల తక్షణ బదిలీ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

నీటిపారుదల శాఖలో అవినీతి అధికారుల వ్యయహారం కలకలం రేపుతున్న తరుణంలో ..హైదరాబాద్ సర్కిల్‌తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా 106 మంది ఇంజినీర్లను బదిలీ చేస్తూ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్‌వోసీల జారీ విషయంలో ఇంజినీర్లపై వచ్చిన ఆరోపణల



ఆధారంగా ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. బదిలీ అయిన ఇంజినీర్లలో ఈఈలు, డీఈఈలు, ఏఈఈఈలు ఉన్నారు. గతంలో వచ్చిన ఆరోపణలతోపాటు, క్షేత్ర స్థాయిలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు రావడంతో సమూల ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం క్షేతస్థాయి ఇంజినీర్లను బదిలీ చేసింది. హైదరాబాద్ సర్కిల్ పరిధిలోనే 60 మందికిపైగా ఇంజినీర్లపై బదిలీ వేటు వేయడం గమనార్హం. వీరంతా ఒకేచోట తిష్టవేసి అక్రమలకు పాల్పడుతున్నారని ప్రభుత్వానికి నివేదికలు అందాయి. దీంతో వీరిని బదిలీలతో సమస్యకు చెక్ పెట్టాలని చూస్తోంది.

2 లో..



### గ్రూప్-2 విజేతలకు 18న
## నియామక పత్రాలు

సిఎం రేవంత్ చేతుల మీదుగా శిల్పకళా వేదికలో అందచేత ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

## మాగంటి సునీతకు బిఫామ్ అందించిన కెసిఆర్

హైదరాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో దిగిన మాగంటి సునీతా గోపీనాథ్ కు పార్టీ అధినేత కేసీఆర్ బీ ఫామ్ అందజేశారు. అదేవిధంగా ఎన్నికల ఖర్చు నిమిత్తం పార్టీ తరఫున రూ.40 లక్షల చెక్కును కూడా అందించారు. ఈ సందర్భంగా మాగంటి సునీతా గోపినాథ్ వెంట ఆమె కూతుళ్లు, కుమారుడు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు తదితరలు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక జరుగుతున్నది. ఈ సందర్భంగా కెసిఆర్ వారిని ఆశీర్వదించారు.





## విశాఖలో గూగుల్ సెంటర్

2 లో..

- వికసిత భారత్ లక్ష్యాలకు తార్కాణం
- సుందర్ పిచాయ్‌కు మోడీ అభినందనలు

విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ సెంటర్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య జరిగిన చారిత్రక ఒప్పందంపై మోదీతో ఆ సంస్థ సీఈఓ సుందర్ పిచాయ్ ఫోన్‌లో మాట్లాడారు.

# రిజర్వేషన్లు బీసీల హక్కు

ఎవరి దయాదాక్షిణ్యాలతో ఇచ్చేవి కావు

కొన్ని పార్టీలవి రెండు నాల్కల ధోరణి

తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రిజర్వేషన్లు బీసీల హక్కు అని, ఎవరి దయా దాక్షిణ్యాల మీద ఇచ్చేవి కాదని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం అన్నారు. జనాభా దామాషా పద్ధతిలో వారికి రావాల్సిన హక్కు ఉందన్నారు. ఎంతోకాలంగా వారు రాజకీయంగా అవకాశాలు అందిపుచ్చుకోలేక పోతున్నారని అన్నారు. రిజర్వేషన్లు మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం చూపగలవని అన్నారు. మానత్వపు పునా దులపై కొత్త సమాజం ఏర్పాటు చేసేందుకే అవి ఉన్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రిజర్వేషన్ల సాధన కోసం ప్రొఫెసర్ పీఎల్. విశ్వేశ్వర్‌రావు నేతృత్వంలో ఒక సబ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇతర సంఘాలతో కలిసి ఈ కమిటీ కృషి చేస్తుందన్నారు. రిజర్వేషన్ల అంశంపై కొన్ని పార్టీలు ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయి. కేసులు వేసిన వ్యక్తులకు మద్దతు తెలుపుతూ.. బీసీలకు అన్యాయం జరిగిందని ప్రచారం చేస్తున్నాయి. తెజసకి రెండు నాలుకల ధోరణి లేదు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు తెలుపుతుంది. కేంద్రంపైన ఒత్తిడి తీసుకొచ్చి బీసీ బిల్లును ఆమోదించేందుకే మా పోరాటం అని అన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ర్యాలీలు, సమావేశాలు, ధర్నాలు నిర్వహిస్తామని తెజస ఉపాధ్యక్షుడు పీఎల్. విశ్వేశ్వర్‌రావు అన్నారు. సుప్రీం కోర్టులో న్యాయపరంగా పోరాటం చేస్తామన్నారు. 16న గవర్నర్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్లపై తెజస పలు తీర్మానాలు చేసింది. బీసీ సంఘాలు 18న నిర్వహించే బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించింది. మరోవైపు బీసీ రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇవ్వడంలో న్యాయం లేదని ఎంపీ, బీసీ రిజర్వేషన్ల సాధన సమితి కన్వీనర్ ఆర్. కృష్ణయ్య తెలిపారు. స్టే ఇవ్వడం ద్వారా బీసీల నోటికాడ ముద్దను లాక్కుందని వ్యాఖ్యానించారు. బీసీల వాదన వినకుండా కోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చిందన్నారు.

# జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు

మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరిక





హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో భారత రాష్ట్ర సమితి గూబ గుయ్యిమనేట్లు ఓటర్లు తీర్పు ఇవ్వబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ ఉప ఎన్నికలో ఆ పార్టీ చిరునామా గల్లంతవుతుందని జోస్యం చెప్పారు. పదేళ్లలో ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్‌లో ఏం అభివృద్ధి జరిగిందో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఓడగొట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బుద్ధి చెప్పారు. జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్ల నమోదుకు భారత రాష్ట్ర సమితి, భాజపాలదే బాధ్యతని అన్నారు. మాగంటి సునీతతో కన్నీరు పెట్టిస్తూ.. గులాబీ పార్టీ ఓట్లు దండుకోవాలని చూస్తోందని పొన్నం విమర్శించారు. ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గట్టి బుద్ధి చెప్పబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. గత పదేళ్లుగా ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి పరంగా ఏ మాత్రం ముందుకు సాగలేదని, ఇప్పుడు ప్రజలే ఆ విఫలతకు తీర్పు ఇవ్వబోతున్నారని అన్నారు. పదేళ్ల పాలనలో అభివృద్ధి పేరుతో ఒక్క రోడ్డు సరిచేయలేని బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ఓట్ల కోసం నటన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే ఆ పార్టీకి గట్టి షాక్ ఇచ్చారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలకూ ప్రజలు సరైన పాఠం చెప్పబోతున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈసారి ఓటర్లు మోసపోవడం లేదని తీవ్ర విమర్శలు గుప్పించారు.

# తుమ్మల, పొన్నంలకు మానవత్వం ఉందా

మాగంటి సునీతను అవమాన పరుస్తారా

మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాస గౌడ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

:మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లకు మానవత్వం ఉందా? వాళ్లు మనుషులేనా? అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఆడబిడ్డ అయిన మాగంటి సునీతను అవమానించడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గోపన్న అమర్ రహే అంటుంటే, తన భర్త గోపినాథ్‌ను గుర్తు చేసుకొని మాగంటి సునీత ఏడుస్తుంటే డ్రామా అంటారా తుమ్మల నాగేశ్వరరావు? కమ్మ సామాజిక వర్గం ఓటు వేస్తే గెలిచిన తుమ్మల, అదే వర్గానికి చెందిన నేత గోపినాథ్ సతీమణిని డ్రామా అంటారా? అని ప్రశ్నించారు. మాగంటి సునీతకు మంత్రుల వ్యాఖ్యలు తీవ్ర మనస్తాపం కలిగించాయని, వారు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రుల మాటలను తెలంగాణ ఆడబిడ్డలు గమనించాలి అని ఆయన వ్యాఖ్యానించారు. యువకుడు..అలాగే, ప్రెస్ మీట్ సమయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి మంత్రుల పక్కనే కూర్చున్నా, ఆడబిడ్డ అవమానింపబడుతుండగా మౌనంగా ఉన్నారని గౌడ్ విమర్శించారు. రాజీవ్ గాంధీ చనిపోయినప్పుడు పార్టీలకతీతంగా అందరం బాధ పడ్డామని, ఇప్పుడు మాగంటి సునీత తన భర్తను గుర్తుచేసుకొని ఏడుస్తుంటే దాన్ని డ్రామా అంటారా? ఇది సిగ్గుచేటు అని మండిపడ్డారు. మాగంటి సునీత భావాలను దెబ్బతీసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లు వెంటనే క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

# సుప్రీంలో అనుకూల తీర్పు రావచ్చు

హైకోర్టు తీర్పు తమకు నిరాశ కలిగించింది

ఎస్ఎల్‌పి విచారణ వచ్చే ఛాన్స్

మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

పాత పద్ధతిలోనే ఎన్నికలు వెళ్లాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు బాధాకరమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎస్ఎల్‌పీ గురువారం నాడు విచారణకు వస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. సుప్రీం కోర్టులో తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పుడు అన్ని పార్టీలు మద్దతిచ్చాయని, ఇప్పుడు మాట మారుస్తున్నాయని అన్నారు. ఇదిలావుంటే బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ఈ నెల 9వ తేదీన హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో ఈ ఎస్ఎల్‌పీ పిటిషన్ వేసింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి విధిస్తున్నట్లు రాజ్యాంగంలో ఎక్కడా నిబంధనలు లేవని ఎస్ఎల్‌పీలో తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. సుప్రీంకోర్టు మాత్రమే దాన్నో మార్గదర్శక సూత్రంగా నిర్దేశించిందనీ పిటిషన్ లో పేర్కొంది. ప్రత్యేక సందర్భాల్లో రిజర్వేషన్లు కల్పించవచ్చని ఇందిరా సాహ్ని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, జనహిత్ అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసుల్లో సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తుచేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఎంతమేరకు రిజర్వేషన్లు కల్పించాలన్న అంశంపై సమగ్ర, శాస్త్రీయ అధ్యయనం తెలంగాణలో జరిగిందని.. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే 2024-25లో రాష్ట్ర జనాభాలో 56.33శాతం మంది బీసీలు ఉన్నారని తెలిపింది. రాహుల్ రమేశ్ వాఘ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో సుప్రీంకోర్టు సమర్థించిందని పేర్కొంది. తమిళనాడు గవర్నర్‌పై ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రస్తావించింది. ప్రభుత్వం శాసనసభలో ఆమోదించి పంపిన బిల్లులకు మూడు నెలల్లోపు గవర్నర్ ,రాష్ట్రపతి ఆమోదం తెలుపకపోతే వాటికి ఆమోదముద్ర వేసినట్లుగానే భావించాల్సి ఉంటుందని.. ఈ విషయాలను పరిగణలోకి తీసుకోవాలంటూ పిటిషన్ లో పేర్కొంది. న్యాయం తమవైపు ఉందని మహేశ్ గౌడ్ అన్నారు. సుప్రీంలో తప్పకుండా అనుకూల తీర్పు వస్తుందని అన్నారు.

# హర్యానాలో మరో పోలీస్ అధికారి ఆత్మహత్య

చనిపోయిన పూరన్ కారణమంటూ సూసైడ్ లేఖ

చండీఘడ్, అక్షరకలం ప్రతినిధి

హరియాణాలో ఇటీవల సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ బలవన్మరణానికి పాల్పడటం తీవ్ర కలకలం సృష్టించిన సంగతి మరవక ముందే...తాజాగా మరో పోలీసు అధికారి తనను తాను తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడటం చర్చనీయాంశంగా మారింది. పూరన్‌ను లక్ష్యంగా చేసుకుని ఆ అధికారి తన సూసైడ్ నోట్‌లో ఆరోపణలు చేసినట్లు వార్తలు వచ్చాయి. ఏఎస్సై సందీప్‌కుమార్ రోహ్‌తక్ సైబర్ సెల్‌లో విధులు నిర్వహిస్తున్నారు. పూరన్ కుమార్‌పై ఉన్న ఓ అవినీతి కేసును ఆయన దర్యాప్తు చేస్తున్నారు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ పూరన్ కుమార్‌పై తన సూసైడ్ నోట్‌లో ఆరోపణలు చేశారు. నిజాలు వెలుగులోకి రావడం కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తున్నట్లు రాశారు. పూరన్ కుమార్ ఇటీవల చండీగఢ్‌లోని తన నివాసంలో రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుల వివక్ష, వేధింపులు, అవమానాలతోనే బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు ఆయన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారు. ఇందులో ఎనిమిది మంది అధికారుల పేర్లను చేర్చారు. ఈ కేసుకు సంబంధించి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం సెలవుపై పంపించింది. రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాను బదిలీ చేసింది. ఈ క్రమంలో తాజగా ఓ ఏఎస్సై ఆత్మహత్య చేసుకోవడం, అందుకు పూరన్ కారణమంటూ పేర్కొనడం కలకలం రేపుతోంది.

# విశాఖలో గూగుల్ సెంటర్

వికసిత భారత్ లక్ష్యాలకు తార్కాణం

సుందర్ పిచాయ్‌కు మోడీ అభినందనలు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ సెంటర్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య జరిగిన చారిత్రక ఒప్పందంపై మోదీతో ఆ సంస్థ సీఈఓ సుందర్ పిచాయ్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ పిచాయ్ చేసిన పోస్ట్‌కు ప్రధాని బదులిచ్చారు. గిగా సెంటర్ ఏర్పాటు వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది. ఈ ఏఐ హబ్ బలమైన శక్తిగా పనిచేస్తుంది. దీనిద్వారా ప్రజలందరికీ కృత్రిమ మేధ అందుబాటులోకి రానుంది. మన డిజిటల్ ఎకానమీకి మరింత ఊపునిస్తుంది. గ్లోబల్ టెక్నాలజీ లీడర్‌గా భారత స్థానం మరింత సుస్థిరమవుతుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తంచేశారు. దీనికి ముందు పిచాయ్ స్పందిస్తూ.. విశాఖపట్నంలో గూగుల్ తొలి ఏఐ హబ్‌కు సంబంధించిన ప్రణాళికలను పంచు కునేందుకు ప్రధానితో మాట్లాడానని, ఈ ఏఐ హబ్ ఓ కీలక మైలురాయిగా నిలవనుందని అన్నారు. ఇదొక చిరస్మరణీయమైన రోజు. విశాఖలో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ క్యాంపస్ నిర్మాణం కోసం గూగుల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం, ఏఐ విప్లవంలో భాగం కావడం గర్వంగా ఉంది. ఈ పెట్టుబడులు హెల్త్‌కేర్, వ్యవసాయం, లాజిస్టిక్స్, ఫైనాన్స్ వంటి రంగాల్లో వేగవంతమైన ఏఐ ఆధారిత పరిష్కారాల కోసం తగిన వ్యవస్థను సృష్టిస్తుంది. సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించడంలో తగిన తోడ్పాటు లభిస్తుందని గౌతమ్ అదానీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. దిల్లీ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య మంగళవారం ఈ ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ, కమ్యూనికేషన్ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ రానున్న ఐదేళ్లలో సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. భారత్‌లో ఈ కంపెనీకి ఇదే అతిపెద్ద పెట్టుబడి కావడం విశేషం.

# గ్రూప్-2 విజేతలకు 18న నియామక పత్రాలు

సిఎం రేవంత్ చేతుల మీదుగా శిల్పకళా వేదికలో అందచేత

ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్-2 అభ్యర్థులకు ఈనెల 18 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. 18 తేదీ సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సి.ఎస్. సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రూప్-2 ద్వారా ఎంపికైన 783 మంది అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందిస్తారని తెలిపారు. వీరిలో దాదాపు 16 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారని. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులందరినీ ఆహ్వానిస్తున్నట్లు సి.ఎస్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అభ్యర్థితో పాటు వారి కుటుంబ సభ్యులను సాయంత్రం 4 గంటల లోపు శిల్పకళా వేదికలో అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, సాధారణ పరిపాలన, రెవిన్యూ, వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం,



జిఏడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి ప్రభుత్వ సర్వీస్ పట్ల ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, రిజ్వి, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీకే శ్రీదేవి, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

# పూరన్ ఆత్మహత్యపై సత్వర దర్యాప్తు

ఉన్నతస్థాయిలో కూడా దళితులకు స్వేచ్ఛ కరవు

పూరన్ కుటుంబ సభ్యులకు రాహుల్ పరామర్శ

చండీఘడ్, అక్షరకలం ప్రతినిధి

హరియాణాలోని సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారణమైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పూరన్ కుమార్ కుటుంబాన్ని కలిశారు. ఈ సందర్భంగా పూరన్‌కు





నివాళులర్పించిన ఆయన.. బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు. అనంతరం రాహుల్ విలేకరులతో మాట్లాడుతూ..ప్రభుత్వాధికారిపై ఇలాంటి వివక్ష చోటుచేసుకోవడం విషాదకరమన్నారు. ఈ కేసుకు సంబంధించి స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా విచారణ జరుపుతామని స్వయంగా హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ హామీ ఇచ్చారన్నారు. కానీ, రోజులు గడుస్తున్నా.. అది నెరవేరటం లేదని విమర్శించారు. తండ్రిని పోగొట్టుకున్న పూరన్‌కుమార్ ఇద్దరు పిల్లలు చాలా ఒత్తిడిలో ఉన్నారన్నారు. పూరన్ కుమార్ కెరీర్‌ను, ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఇతర అధికారులు సంవత్సరాలుగా వివక్ష కొనసాగిం చారని స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఇది కేవలం ఒక దళిత కుటుంబానికి సంబంధించినది కాదని, దేశంలోని కోట్లాది మంది దళితులకు సంబంధించినదని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఐపీఎస్ అధికారిపై జరిగిన వివక్ష దళితులుగా ఎంత విజయం సాధించినా.. అణచివేత తప్పదనే తప్పుడు సందేశం వారికి వెళ్లేలా చేస్తుందన్నారు. పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ, సీఎంలను డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంపై ఉన్న ఒత్తిడిని తొలగించాలన్నారు. ఇక, ఈ కేసుకు సంబంధించి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం సెలవుపై పంపించిన సంగతి తెలిసిందే. బ్యూరోక్రసీ, పోలీస్ వ్యవస్థలో కుల వివక్ష ఉందనే ఆరోపణలు మరోసారి తెరపైకి వచ్చాయి. ఆయన ఆత్మహత్యపై తక్షణం స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా దర్యాప్తు జరపాలని, ఇందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ఐపీఎస్ అధికారి కుటుంబానికి సంబంధించినదని కాదని, కోట్లాది దళితుల ఆత్మ గౌరవానికి సంబంధించినదని అన్నారు. పూరన్ కుమార్ అక్టోబర్ 7న రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎనిమిది పేజీల సూసైడ్ నోట్‌లో హర్యానా డీజీపీ శత్రుజీత్ కపూర్, రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర జిజర్నియాతో సహా పలువురు పేర్లు ఆయన ప్రస్తావించారు. కుల వివక్ష, మానసిక వేధింపులు, పబ్లిక్‌లో అవమానించడం వంటి చర్యలకు వీరు పాల్పడ్డారని ఆరోపించారు.

# మాగంటి సునీతపై అనుచిత వ్యాఖ్యలు

మహిళలకు పొన్నం, తుమ్మల క్షమాపణలు చెప్పాలి

ఎమ్మెల్సీ తాతా మధు డిమాండ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

'మీరు చనిపోతే మీ భార్యలు ఏడవరా..?' అని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు మండిపడ్డారు. వాళ్లు చనిపోతే వాళ్ల భార్యలు ఏడుస్తారో లేదో మంత్రులే చెప్పాలన్నారు. తెలంగాణ మహిళలకు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతో మంత్రులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు వెన్నులో వణుకుపుడుతోందని అన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ మహిళా లోకాన్ని అవమానించే విధంగా, చిల్లరగా మాట్లాడారని తాతా మధు విమర్శిం చారు. ఇలాంటి నికృష్టమైన మంత్రులు తెలంగాణలో ఉండటం దురదృష్టకరమన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ చనిపోతే అందరూ సానుభూతి చూపారని, కానీ ఇలా నీచంగా మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్.. మేయర్ విజయలక్ష్మిని, విజయారెడ్డిని పక్కన పెట్టుకుని మాగంటి సునీతపై కామెంట్స్ చేశారని మధు మండిపడ్డారు. పాలేరు ఉప ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరరావు.. రాంరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి సుచరితపై గెలిచారని గుర్తుచేశారు. ఆడబిడ్డలు, భర్తలు చనిపోయిన వారిని అవమానించే విధంగా మంత్రులు మాట్లాడారని ఆరోపించారు.

# శ్రీసన్ ఫార్మసీ కంపెనీ లైసెన్సు రద్దు

## తగ్గు మందు మరణాలతో తమిళనాడు నిర్ణయం

**చెన్నై,**

శ్రీసన్ ఫార్మసీ కంపెనీ లైసెన్సును తమిళనాడు డ్రగ్స్ కంట్రోల్ శాఖ రద్దు చేసింది. కోల్డ్‌రిఫ్ దగ్గు మందు తయారీ చేస్తున్న ఆ కంపెనీ లైసెన్సును రద్దు చేస్తున్నట్లు డ్రగ్స్ శాఖ వెల్లడించింది. కోల్డ్రిఫ్ దగ్గుమందులో ప్రాణాంతకమైన డైఇథలీన్ గ్లైకాల్ ఉన్నట్లు గుర్తించారు. ఇటీవల మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో 21 మంది చిన్నారుల మృతికి కారణమైన ఆ ప్రాణాంతక ఔషధం ఆ దగ్గుమందులో ఉన్నట్లు గుర్తించారు. తమిళనాడు సర్కారు 2011లో శ్రీసన్ ఫార్మసీ కంపెనీకి దగ్గుమందు తయారీకి లైసెన్సు జారీ చేసింది. 2016లో ఆ లైసెన్సుకు రెన్యూవల్ చేశారు. శ్రీసన్ కంపెనీ లైసెన్సు రద్దు చేసి, దాన్ని పూర్తిగా మూసివేసినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇతర డ్రగ్ తయారీ కంపెనీలపై తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు శ్రీసన్ ఫార్మసిట్యూకల్స్‌తో పాటు కొందరు డ్రగ్ అధికారులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు చేపట్టింది. మధ్యప్రదేశ్ డ్రగ్స్ కంట్రోల్ శాఖ అక్టోబర్ ఒకటో తేదీన తమిళనాడు అధికారులకు ఆ దగ్గుమందుపై అలర్ట్ జారీ చేసింది. కోల్డ్రిఫ్‌తో పాటు అయిదు రకాల ఉత్పత్తులను చెన్నై ల్యాబ్‌లో పరిశీలించారు. దగ్గు సిరప్‌లో ప్రాణాంతకమైన డీఈజీ ఉన్నట్లు గుర్తించారు. అక్టోబర్ 9వ తేదీన మధ్యప్రదేశ్ పోలీసులు కంపెనీ ఓనర్ రంగనాథన్‌ను అరెస్టు చేశారు. 2023లో సరైన రీతిలో తనిఖీలు నిర్వహించని ఇద్దరు తమిళనాడు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను కూడా సస్పెండ్ చేశారు.

# నవంబర్ 17వ తేదీ నుంచి అమ్మవారికి కార్తీక బ్రహ్మోత్సవాలు

**తిరుపతి,**

తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబర్ 17వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. ఈ బ్రహ్మోత్సవాలు నవంబర్ 25వ తేదీతో ముగుస్తాయని తెలిపింది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించింది. ఈ సందర్భంగా అమ్మవారి వాహన సేవలను ఏ రోజున ఏమిటనే విషయాన్ని ఈ సందర్భంగా వివరించింది. ఈ మేరకు టీటీడీ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

# 30 శ్రీవారికి పుష్పయాగం

## 29,30 తేదీల్లో ఆర్జిత సేవలు రద్దు



**తిరుమల,**



శ్రీవారి ఆలయంలో అక్టోబర్ 30న గురువారం పుష్పయాగ మహోత్సవం శాస్త్రోక్తంగా జరుగనుంది. అక్టోబర్ 29న బుధవారం రాత్రి 8 నుండి 9 గంటల వరకు పుష్పయాగానికి అంకురార్పణ నిర్వహించనున్నారు. పుష్పయాగం రోజున ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 1 నుంచి 5 గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో శ్రీమలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిస్తారు. అక్టోబర్ 29న అంకురార్పణ కారణంగా సాయంత్రం సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. అక్టోబర్ 30 పుష్పయాగం రోజున తిరుప్పావడ సేవ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవ సేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు.

# ఇద్దరు పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య

**హైదరాబాద్,**

హైదరాబాద్ బాలానగర్ ప్రాంతంలో విషాద ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల కారణంగా ఓ తల్లి తన ఇద్దరు చిన్నారులను హత్య చేసి, ఆ తర్వాత భవనం పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనలో మృతురాలును చల్లారి సాయిలక్ష్మి (27)గా గుర్తించారు. ఆమె భర్త అనిల్ కుమార్ తో కలిసి పద్మారావు నగర్ ఫేజ్-1, బాలానగర్ లో నివాసం ఉంటోంది. సాయిలక్ష్మికి ఇద్దరు కవల పిల్లలు చేతన్ కార్తికేయ, లాస్యతవల్లి ఉన్నారు. తాజాగా అందిన సమాచారం మేరకు గత కొంతకాలంగా భర్తతో వచ్చిన కుటుంబ విభేదాలు, వ్యక్తిగత సమస్యల నేపథ్యంలో తీవ్ర మనస్థాపానికి గురైన సాయిలక్ష్మి, ఆవేశంతో తన ఇద్దరు పిల్లలను చంపి అనంతరం బిల్డింగ్ పై నుంచి దూకి ప్రాణాలు తీసుకుంది. ఈ ఘటనతో ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# గురుకుల కాలేజీ విద్యార్థినిని ఆత్మహత్య

**జోగులాంబ గద్వాల,**

జిల్లాలో విషాదం నెలకొంది. ఈ చదువు చదవలేక పోతున్నానని నోట్ రాసి గురుకుల కాలేజీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. అయితే ప్రేమ వేధింపులతోనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. గద్వాల జిల్లా మల్దకల్‌కు చెందిన ఉప్పరి నగేశ్ కుమార్తె ప్రియాంక (17) మహబూబ్‌నగర్ జిల్లా రాంరెడ్డిగూడ సోషల్ వెల్ఫేర్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతోంది. సోమవారం నాడు బాత్‌రూంలోని కిటికీకి ప్రియాంక ఉరివేసుకుంది. ఇది గమనించిన తోటి విద్యార్థులు కాలేజీ సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో వెంటనే వారు ఆస్పత్రికి తరలించారు. కానీ పరిస్థితి విషమించడంతో మంగళవారం తెల్లవారుజామున ప్రియాంక మృతిచెందింది. హాస్టల్‌లో ఉండటం తనకు ఇష్టం లేదని మూడు రోజుల క్రితం ప్రియాంక తన తల్లిదండ్రులకు ఫోన్ చేసింది.. అయితే అక్కడకే ఉండి చదువుకోవాలని ఆమె తండ్రి చెప్పాడని పోలీసులకు తోటి విద్యార్థులు తెలిపారు.

# సామాన్యులకు చుక్కలు చూపుతున్న బంగారం

## సంపన్నులను కలవర పెడుతున్న ధరలు

## లక్షా 30 వేలు దాటేసిన బంగారు తులం ధర

**హైదరాబాద్,**



సామాన్యులను దూరం చేసుకుంటున్న బంగారం సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. దేశీయ మార్కెట్‌లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు, పండగల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తోంది. హైదరాబాద్‌లో రూ.1.30 లక్షలు దాటి పరుగులు పెడుతోంది.మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3,000 ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది.మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో తులం బంగారం ధర రూ.2,720 పెరిగి మునుపెన్నడూ లేనివిధంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,830కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,21,150గా ఉంది. ఇక హైదరాబాద్‌లో కిలో వెండి ఒక్కరోజులోనే రూ.3వేలు పెరిగి రూ.1,86,200కి చేరింది. 2025లో బంగారం ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే దాదాపు 50 శాతానికి పైగానే ధరలు పెరిగాయి. 2022తో పోలిస్తే మొత్తం పెరుగుదల 140 శాతానికి చేరుకుంది. ఈ నెల 18న ధనత్రయోదశి వస్తున్నది. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. అయితే మార్కెట్‌లో ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా.. అప్పటికల్లా రేట్లు ఇంకా పెరిగిపోవచ్చున్న అంచనాలైతే ఉన్నాయి. ఇదే జరిగితే 24 క్యారెట్ గోల్డ్ 10 గ్రాములు రూ.1,50,000 దాటిపోవచ్చన్న అభిప్రాయాలైతే బలంగా వినిపిస్తున్నాయి. అటు వెండి ధర కూడా భారీగా పెరుగుతోంది. దాదాపు రూ.2 లక్షలకు చేరువైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.1,85,763గా ఉంది. అంతర్జాతీయ విపణిలోనూ పసిడి ధర విపరీతంగా పెరుగుతోంది. ఔన్సు ధర 4,115 డాలర్లుగా ఉంది. ఔన్సు వెండి ధర 51 డాలర్లు దాటింది. అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈక్రమంలోనే గోల్డ్ ఈటీఎఫ్‌లకు గిరాకీ విపరీతంగా ఉంటోంది. సెప్టెంబరులో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల (గోల్డ్ ఈటీఎఫ్)లో నిధుల ప్రవాహం పెరిగింది. ఆగస్టులో వీటిలోకి రూ.2,190 కోట్ల పెట్టుబడులు రాగా, సెప్టెంబరులో ఈ మొత్తం నాలుగింతలై రూ.8,363 కోట్లకు చేరింది. మరోవైపు, ధనత్రయోదశితో పాటు రాబోయే పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో పసిడికి మరింత డిమాండ్ ఉంటుందని బులియన్ వర్గాలు అంచనా వేశాయి. వచ్చే ఏడాది ఆరంభం నాటికి బంగారం ధర రూ.1.50 లక్షలకు చేరొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.





# మావోయిస్టు పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ

## గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయిన మల్లోజుల

## పార్టీ అనుసరిస్తున్న తీరుపై కొంతకాలంగా అసంతృప్తి

**ముంబై,**



మావోయిస్టు పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనూ పోలీసులకు లొంగిపోయారు. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో ఆయన పోలీసులకు లొంగిపోయారు. కొద్దిరోజుల కిందట తన సోదరుడు మల్లోజుల కోటేశ్వరరావుకు కిషన్‌జీ పేరుతో వేణుగోపాల్‌రావు ఒక లేఖ రాశారు. అందులో మావోయిస్టు పార్టీ విధానాలపై వేణుగోపాల్‌రావు కొంతకాలంగా అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది. విప్లవోద్యమాన్ని విజయవంతంగా నడిపించడానికి బహిరంగంగా ప్రజల్లోకి వెళ్లడం మినహా మరో మార్గం లేదంటూ మావోయిస్టు పార్టీకి ఆయన రాసిన మరో లేఖ కలకలం రేపింది. దాని తర్వాత ఆయన మావోయిస్టు పార్టీని వీడారు. అనివార్య కారణాలతో పార్టీని వీడుతున్నానని.. ఇకపై పార్టీలో కొనసాగబోనని ప్రకటించారు. ఈ క్రమంలోనే 60 మందితో కలిసి గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయారు. ఆయన రాసిన లేఖలో వివరాలు ఇలా ఉన్నాయి. నిన్నటి పొరపాట్లను విశ్లేషించుకోవడం ద్వారా నేడు, రేపు వాటిని నివారించడం ఎలాగో మనం నేర్చుకుంటాం. తప్పుల నుంచి గుణపాఠాలు తీసుకోవడం రోగం రాకుండా టీకా తీసుకోవడం వంటిది. విప్లవోద్యమాన్ని కూడా అదే తీరుగా నడిపించగలుగుతాం. ఇది నల్లేరు మీద బండిలా సాగే పని ఎంతమాత్రం కాదు. తీవ్రమైన అధ్యయనం, ఓపికతో, త్యాగాలతో కూడిన విప్లవాచరణ' అని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ పేర్కొన్నారు. ఈ మేరకు మావోయిస్టు పార్టీకి ఆయన 22 పేజీలతో కూడిన సుదీర్ఘ లేఖను ఈ నెల 6వ తేదీన విడుదల చేశారు. మావోయిస్టు పార్టీలో తీవ్రమైన అంతర్గత సంక్షోభం ఉన్నదని, ఆయుధ పోరాటాలను తాత్కాలికంగా విరమించాలని ఆ లేఖలో కోరారు. దశాబ్దాల తరబడి తప్పుడు విధానాలే తీవ్రమైన నష్టాలకు కారణమని, 'సైన్యం తప్ప రహస్య పార్టీ లేదు' అని ఆయన ఖరాకండిగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో తాత్కాలికంగా సాయుధ పోరాటాన్ని విరమించి, ప్రజల మధ్యకు బహిరంగంగా వెళ్లాలని ఆయన క్యాడర్‌ను కోరారు. పార్టీకి తీవ్ర నష్టాన్ని కలిగించిన మౌలికమైన తప్పిదాలను సరిదిద్దుకోవడానికి సైన్యంతో ఉంటే సాధ్యం కాదని వేణుగోపాల్ స్పష్టం చేశారు. 'విప్లవపార్టీ లేకుండా విప్లవమే లేదు' అనే లెనిన్ సూత్రాన్ని విస్మరించడం వల్ల, మావోయిస్టులకు సైన్యం తప్ప రహస్య పార్టీ లేని స్థితి ఏర్పడిందని విమర్శించారు. ప్రస్తుతమున్న ఏసీ, డీవీసీ వంటి పార్టీ కమిటీలన్నీ పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) వెంట, సైనిక దుస్తులలో సాయుధులుగా ఉండటం బహిరంగ రహస్యమేనని అన్నారు. వీటిని శత్రువుకు అబేధ్యమైన రహస్య పార్టీ నిర్మాణాలుగా పరిగణించలేమని, ఇదే బలహీనత శత్రువుకు పార్టీని నిర్మూలించేందుకు పూర్తి అవకాశాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. 2007లో జరిగిన పార్టీ కాంగ్రెస్‌లో దండకారణ్యం, బీహార్-జార్ఖండ్‌లలో బేస్ ఏరియాలను నిర్మించే కేంద్ర కర్తవ్యాన్ని చేపట్టడం రెండో వ్యూహాత్మక తప్పిదమని వేణుగోపాల్ విమర్శించారు. పార్టీ బలాన్ని అతిగా అంచనా వేసి, శత్రువు బలాన్ని తకువ చేసి చూశామన్నారు. 2011 నుండే కిందిస్థాయి కామ్రేడ్స్ ఈ తప్పును సరిదిద్దుకోవాలని కోరినప్పటికీ, సీసీ పట్టించుకోలేదని అన్నారు. ఒక దశాబ్దం పాటు నష్టపోయామని తెలిపారు. ఇప్పటికైనా అమరుల రక్తతర్పణం నుండి గుణపాఠాలను తీసుకుందామని పేర్కొన్నారు. రహస్య, చట్టబద్ధ పోరాటాల మధ్య సమన్వయాన్ని కొనసాగించడంలో సెంట్రల్ కమిటీ పూర్తిగా విఫలమైందని ఇది మూడో తప్పిదమని వేణుగోపాల్ అభిప్రాయపడ్డారు. 2006 నూతన అటవీ చట్టం ప్రకారం ప్రభుత్వం ఇచ్చే భూమి పట్టాలను 'బేస్ ఏరియాలు నిర్మిస్తున్నామనే ధీమాతో' వ్యతిరేకించాం. దండకారణ్యంలోని రైతులకు మన జనతన సరార్‌లే పట్టాలిస్తాయని చెప్పాం, కానీ ఆ పట్టాలకు వ్యవస్థలో గుర్తింపు లేదనే ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను విస్మరించామని తెలిపారు. ప్రజలు తమ జీవితావసరాల కోసం అనివార్యమైన ఆధార్ కార్డులు తెచ్చుకోవడాన్ని కూడా పార్టీ వ్యతిరేకించడం, ప్రజలు దొంగచాటుగా ప్రభుత్వ అధికారుల వద్దకు వెళ్లి వాటిని పొందాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. 'ఇప్పుడు మనకు సానుకూల మార్పు కావాలి. ఉద్యమాన్ని కాపాడుకోవడం, క్యాడర్‌ను రక్షించుకోవడం కావాలి. అనవసర త్యాగాలకు అంతం పలుకుదాం. నూతన పద్ధతులలో పురోగమిద్దాం. అంతిమ విజయం ప్రజలదే' అంటూ మల్లోజుల తన లేఖను ముగించారు. తాను కేంద్ర కమిటీలో 28 ఏండ్లు, పొలిట్ బ్యూరోలో 18 ఏండ్లు సభ్యుడిగా ఉన్నట్టు మల్లోజుల తెలిపారు. ప్రస్తుతం ఉద్యమం ఎదురొంటున్న వైఫల్యాలకు, భారీ నష్టాలకు నైతిక బాధ్యత వహిస్తూ, యావత్ పార్టీ క్యాడర్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పారు. ఇంతటి నష్టాలకు దారితీసిన నాయకత్వంలో కొనసాగడానికి అనర్హుడిని అని ప్రకటించారు. గతంలో దివంగత ప్రధానకార్యదర్శి కామ్రేడ్ బసవరాజు (నంబాల కేశవరావు) కూడా ప్రభుత్వంతో శాంతి చర్చల పక్రియను ప్రారంభించారని, ఏప్రిల్ 2025 నాటికి ఈ నిర్ణయం అనివార్యమని భావించారని గుర్తు చేశారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ప్రైవేట్ రంగానికి దోచిపెట్టడమెందుకు ?

ఆరోగ్యశ్రీ పేరుతో వేలకోట్లు తగులబెడుతున్న ప్రభుత్వాలు, ప్రజా వైద్యరంగాన్ని పటిష్టం చేసే ఆలోచనలు చేయడం లేదు. వైఎస్ హయంలో ఉమ్మడి ఎపిలో మొదలైన ఈ పథకం ద్వారా ప్రైవేట్ ఆస్పత్రులు బాగుపడుతున్నాయి. ఈ పథకం కింద పెట్టే ఖర్చుతో జిల్లాకో పది ఆస్పత్రులను నిర్మించవచ్చు. కానీ ప్రైవేట్ మాఫియా గుప్పిట్లో ఉన్న ప్రభుత్వాలు ఈ పథకం కోసం తగలేస్తున్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా ఇలాంటిదే. ఈ రెండు పథకాలు రాష్ట్రాల ఖజానాను కొల్లగొడుతున్నాయి. ఇకపోతే ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ కింద వైద్యాన్ని సెకండ్ గ్రేడ్ సిటిజన్ల కింద అందిస్తున్నారు. ఆస్పత్రులకు వెళ్లిన పేషెంట్లకు గౌరవప్రదమైన వైద్యం అందడం లేదు. ఈ పథకం కింద వచ్చే వారికి బిల్లులో మదింపు చేసి ఎక్కువ చూపుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే వీరిని నాసిరకం మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు. ప్రత్యేక వార్డులు, ప్రత్యేకంగా ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు. దీనిపై ఎవ్వరు కూడా అడగడం లేదు. డబ్బులు తీసుకోవడంలో ఏ మాత్రం తగ్గని ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు, వైద్య చికిత్సలో మాత్రం డబ్బులున్న వారికి ఓ రకంగా, ఆరోగ్యశ్రీ కింద వచ్చే పేషెంట్‌లను మరోరకంగా ట్రీట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రాల్లో వైద్యరంగాన్ని బలోపేతం చేయాల్సింది. జనాభాకు తగ్గట్లుగా ఆస్పత్రులను నిర్మించి, ఆరోగ్యశ్రీ భారాన్ని తగ్గించాల్సిన అసవరం ఉంది. ఈ డబ్బులతో వందలాది ఆస్పత్రుల నిర్మాణం చేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను త్వరగా పూర్తి చేయాలి. ప్రైవేట్‌ను మంచి ఆస్పత్రులను అభివృద్ధి చేయాలి. ఎపిలో పిపిపి కింద ఆస్పత్రుల నిర్మాణం చేపట్టడం మంచి పరిణామం. వైద్య కళాశాలలను, ఆస్పత్రులను ఇదే తరహా అభివృద్ధి చేయాల్సిందే. దీనిపై నిజాలు తెలియకుండా విపక్ష వైసిపి నేతలు, దాని అధినేత జగన్ చేస్తున్న విమర్శల్లో అర్థం లేదు.ప్రభుత్వపరంగా వైద్య కళాశాలల ఏర్పాటుకు కేంద్రం నుంచి అనుమతులు తెస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం పేరిట ప్రైవేటుపరం చేస్తోందని వైసీపీ కొన్ని రోజులుగా విమర్శలు చేస్తోంది. పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారని విమర్శలు కురిపిస్తోంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు కావలసిన వైద్య కళాశాలలను ప్రభుత్వ, ప్రైవేటు మోడల్‌లో నిర్మించాలన్న నిర్ణయం తీసుకునే ముందు అందుకు గల కారణాలను వివరించి ఉంటే ఈ పంచాయితీ వచ్చేది కాదు. నిజానికి వైద్య కళాశాలలు అందుబాటులో లేకపోవడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏటా వేలాదిమంది విద్యార్థులు కోట్లాది రూపాయలను విదేశాలకు తగలేస్తున్నారు. అలా కాకుండా ఇక్కడే నాణ్యమైన వైద్యవిద్యను అందించగలిగితే డబ్బు వృధాకాదు. అంతేకాకుండా వాటికి అనుబంధంగా ఆస్పత్రులను బలోపేతం చేయాల్సి ఉంది. ఫ్యాకల్టీని, వైద్యులను కూడా సిద్ధం చేసుకోవాలి. ఈ రకమైన ప్రయత్నాలు కూడా ప్రత్యామ్నాయంగా సాగాలి. వైద్య విద్యను బోధించే సిబ్బందిని సమకూర్చుకోకుండా కళాశాలలను ఏర్పాటు చేయడం సమర్థనీయం కూడా కాదు. సంక్షేమం పేరిట దుబారా ఖర్చు చేస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విద్యా,వైద్యరంగాలను బలోపేతం చేసేందుకు అధిక నిధులను వెచ్చించాలి.. బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వాలు భారీగా ఖర్చు చేస్తున్నప్పటికీ ప్రజలు ప్రైవేటు రంగం వైపే ఆకర్షితులవుతున్నారు. దీనిని కూడా ప్రభుత్వాలు అధ్యయనం చేయాలి. ప్రైవేటు రంగంలోని ఆస్పత్రుల్లో వైద్యంపైనే ప్రజలు మక్కువ పడుతున్నారు. గాంధీ, ఉస్మానియా, వరంగల్ ఎంజిఎం లాంటి ఆస్పత్రలకు వెళ్లాలనుకోవడం లేదు. గుంటూరు, విజయవాడ, తిరుపతిల్లో కూడా ఇలాంటి దుస్థితి ఉంది. ఈ ఆస్పత్రులను ముందుగా బలోపేతం చేయాలి. ప్రవైట్ ఆస్పత్రలుకు పోటీగా అన్నిరకాల వైద్యసేవలు, వైద్య సర్వీసులను అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రైవేట్ గుత్తాధిపత్యానికి తావు లేకుండా చేయగలిగితే పోటీతత్వం వల్ల ప్రజలకు మేలే జరుగుతుంది. విద్యా రంగంలో కూడా పోటీతత్వం పెరిగింది. తమ పిల్లలను పేరొందిన ప్రైవేటు విద్యా సంస్థల్లో చేర్చడానికే ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు బడుగు బలహీన వర్గాల పిల్లలకే పరిమితం అవుతున్నాయి. నిజానికి ప్రైవేటు రంగంలోని పాఠశాలల్లో ఇరుకు గదుల్లో చదువు చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు విశాలమైన క్రీడా మైదానాలు కూడా ఉన్నా ఆసక్తి కనిపించడం లేదు. అధిక జీతాలతో ఉపాధ్యాయులను నియమిస్తున్నా..కూడా ఫలితం కానరావడం లేదు. ఈ క్రమంలో ప్రైవేట్‌లో చదివే విద్యార్థులకు ఇంజనీరింగ్‌లో ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వడం న్యాయనం కాదు. దీనిపై ప్రభుత్వాలు ఆలోచనలు చేయాలి. విద్య, వైద్య రంగాలపై వేల కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ ఫలితం మాత్రం అంతంత మాత్రంగానే ఉంటోంది. అంటే సక్రమంగా నిధుల వెచ్చింపు జరగడం లేదని గుర్తించాలి. అరకొర సౌకర్యాలే ఉన్నప్పటికీ ప్రైవేటు విద్యా సంస్థల వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారు. మెరుగైన విద్య, వైద్యం ఇతర సౌకర్యాల కోసం ప్రభుత్వాలు తమ ప్రాధాన్యం పెంచాలి. విద్య, వైద్య రంగాలలో కూడా ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు రంగంతో



పోటీ పడేలా చేయాలి. ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం పోతోందనడానికి ప్రైవేట్ పోటీ పెరగడమే. ప్రభుత్వ రంగంలో ఆస్పత్రులను తీర్చిదిద్దితే ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు అవసరం ఉండదు. ప్రభుత్వ విద్యా,వైద్యరంగంలో జవాబుదారీతనం కూడా తీసుకుని రావాలి. వీటిపై అజమాయిషీ కూడా పెంచాలి. అరకొర సౌకర్యాలు ఉన్న ప్రైవేటు ఆస్పత్రులు కూడా బాగానే నడుస్తున్నాయి. అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆస్పత్రులు ప్రజల్లో విశ్వాసం కల్పించలేకపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం సిబ్బందిలో జవాబుదారీతనం లేకపోవడమే. ఆస్పత్రులైనా, కళాశాలలైనా నిపుణులైన ఫ్యాకల్టీ ఉన్నప్పుడే వాటిపై ప్రజలకు నమ్మకం కలుగుతుంది. పేరొందిన డాక్టర్లతోనే వైద్యం చేయించుకోవాలని ఎవరైనా కోరుకుంటారు. అలానే సరైన ఫ్యాకల్టీ ఉన్న వైద్య కళాశాలల్లో చేరడానికే విద్యార్థులు ఆసక్తి చూపుతారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకువచ్చిన ఫీజుల చెల్లింపు పథకం ఫలితంగా ఇంజనీరింగ్ కళాశాలలు పుట్టగొడుగుల్లా ఏర్పడ్డాయి. ఫలితంగా రెండు రకాలుగా నష్టం జరిగింది. ఇంజనీరింగ్ విద్య నాణ్యత దెబ్బతింది. ఆయా కళాశాలలు మూతపడ్డాయి. నాణ్యతలేని ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన వేల, లక్షల మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు నిరుద్యోగులుగా మన కళ్ల ముందే కనిపిస్తున్నారు. ఇంజనీరింగ్ విద్యతో పోలిస్తే వైద్య విద్యలో ఫ్యాకల్టీ ప్రాధాన్యం అధికంగా ఉంటుంది. ఇదే విషయాన్ని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెబుతున్నారు. దీనిని సాకారం చేయాల్సి ఉంది. తెలుగునాట ఇద్దరు సిఎంలు కూడా ఈ రెండు రంగాలను పట్టాలకెక్కించాల్సిందే. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్‌లతో పనిలేకుండా చేయగలగాలి. అప్పుడే రాష్ట్రాలు పురోగమిస్తాయి.

# వేములవాడలో విస్తరణ పనులు

## భీమేశ్వరాలయంలో నిత్యపూజలు

**వేములవాడ,**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానము ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు చేపడుతున్నందున భక్తుల దర్శనాలు, పూజలను భీమేశ్వరాలయానికి మార్చారు. భక్తుల సౌకర్యార్థం మ్రొక్కుబడులు, ఆర్జిత సేవలకొరకై, అనగా కోడె మ్రొక్కుబడి, అభిషేకములు, అన్నపూజ, కుంకుమపూజ, నిత్య కళ్యాణము, చండి హెూమం, మొదలగు మ్రొక్క బడులు తీర్చుకొనుటకు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేసారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రధాన ఆలయములో నిత్య కైంకర్యములు, షత్షుకాల పూజలు, ఆలయ అర్చకులచే యధావిధిగా అంతరంగితముగా నిర్వహిస్తారు. ఈ ఏర్పాట్లను భక్తులు గమనించి సహకరించాలని వేములవాడ ఈ.ఓ ఒక ప్రకటన లో తెలిపారు.

# వాట్సాప్ లేకుంటే ఏమి...?

## అర్టటై ఉపయోగించండి

## పిటిషనర్‌కు సుప్రీం సలహా

**న్యూఢిల్లీ,**

వాట్సప్‌కు పోటీగా తీసుకొచ్చిన స్వదేశీ మెసేజింగ్ యాప్ 'అర్టటై పేరు ఇటీవల నెట్టింట మార్మోగుతోంది. తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోనూ దీని ప్రస్తావన వచ్చింది. వాట్సప్ ఖాతా పునరుద్ధరణకు సంబంధించి దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. వాట్సప్ లేకపోతే ఏం.. అర్టటై వాడొచ్చు కదా అని సూచించింది. తన ఖాతాను వాట్సప్ బ్లాక్ చేసిందని, దాన్ని పునరుద్ధరించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. సామాజిక మాధ్యమాలు ఇలా ఖాతాలను ఉన్నట్టుండి నిషేధించకుండా ఉండేలా మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తంచేసింది. ఆర్టికల్ 32 కింద ఈ పిటిషన్ ఎందుకు వేశారని అడిగింది. వాట్సప్ యాక్సెస్ ఉండటం ప్రాథమిక హక్కు ఎలా అవుతుందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది బదులిస్తూ.. పిటిషనర్ ఓ పాలీ డయాగ్నిక్ సెంటర్‌లో పనిచేస్తున్నారు. గత 10-12 ఏళ్లుగా వాట్సప్‌లోనే తన క్లయింట్‌లతో టచ్‌లో ఉన్నారు. ఉన్నట్టుండి ఆ ఖాతాను బ్లాక్ చేశారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. అయితే ఏంటీ? కమ్యూనికేషన్ కోసం ఇతర యాప్‌లు కూడా ఉన్నాయి. వాటిని ఉపయోగించొచ్చు కదా..! ఈ మధ్యే స్వదేశీ యాప్ 'అర్టటై' కూడా వచ్చింది. దాన్ని వాడుకోండి. మేక్ ఇన్ ఇండియా! అని సూచించింది. ఈ పిటిషన్ హైకోర్టులో కూడా విచారణకు అర్హమైంది కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దీనిపై ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరించింది. కోర్టు అనుమతితో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు.దేశీయ సంస్థ జోహో అభివృద్ధి చేసిన అర్టటైకి విపరీతమైన ప్రజాదరణ లభిస్తోంది. ఇప్పటికే కోటి మందికి పైగా దీన్ని డౌన్‌లోడ్ చేసుకున్నారు. అర్టటై అంటే తమిళంలో పిచ్చాపాటీ సంభాషణ అని అర్థం. ఈ యాప్ ద్వారా మెసేజ్‌లు, వాయిస్, వీడియో కాల్స్ చేసుకోవటానికి, మీటింగుల్లో పాల్గొనటానికి, స్టోరీలు, ఫొటోలు, డాక్యుమెంట్స్ షేర్ చేసుకోవచ్చు.

# గంజాయి ధ్వంసంతో తండావాసులు దాడి

**సంగారెడ్డి,**

సంగారెడ్డి జిల్లాలోని చల్లగిద్దా తండాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గంజాయి మొక్కలను ధ్వంసం చేశారని పోలీసులపై తండా వాసులు రాళ్ల దాడికి పాల్పడ్డారు. చల్లగిద్దా తండాలో గంజాయి సాగు చేస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో పోలీసులు ఇవాళ ఉదయం తండాకు చేరుకుని విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పత్తి చేనులో గంజాయి మొక్కలు కనిపించగా, వాటిని పోలీసులు ధ్వంసం చేశారు. ఈ క్రమంలో పోలీసులపై తండా వాసులు దాడికి దిగారు. రాళ్లతో దాడి చేసి గాయపరిచారు. అంతటితో ఆగకుండా పోలీసుల సెల్‌ఫోన్లను తండా వాసులు లాక్కున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న నారాయణఖేడ్ డీఎస్పీ పోలీసు బలగాలతో చల్లగిద్దా తండాకు చేరుకున్నారు.

# తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్,**

తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తమిళనాడు తీరప్రాంతం, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని పేర్కొంది. ఉత్తర కోస్తాంధ్ర, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని.. దక్షిణ ఒడిశా నుంచి ఏపీ తీర ప్రాంతం మీదుగా ఉత్తర తమిళనాడు వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని చెప్పింది. శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో.. సోమవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికగా సిపిఎం కార్యాలయం

## సిపిఎం పట్టణ కార్యాలయ ప్రారంభంలో గఫూర్

## కార్పోరేట్ శక్తులకు దాసోహమైన కూటమి, బిజెపి ప్రభుత్వాలు

**కర్నూలు,**

ప్రజా సమస్యల పరిష్కార వేదికగా సిపిఎం కార్యాలయం కేంద్రీకృతం కావాలని, ప్రజా పోరాటాలకు అందరూ సంఘటితంగా పోరాడాలని మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని తేరు బజార్ లోని సిపిఎం పుచ్చలపల్లి సుందరయ్య భవనం కార్యాలయాన్ని ప్రారంభించారు. పార్టీ జెండాను సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు రైతు సంఘ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం పద్మశాలి కళ్యాణ మండపంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య భవన ప్రారంభోత్సవ సభ పట్టణ పార్టీ కార్యదర్శి గోవిందు అధ్యక్షతన నిర్వహించారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎం ఏ గఫూర్ మాట్లాడుతూ దేశంలోని బిజెపి ప్రభుత్వము, రాష్ట్రంలో తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వము కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందన్నాటంలో ఇటువంటి సందేహం లేదన్నారు. 11 సంవత్సరాల క్రితం దేశంలో తాను ప్రధానమంత్రిని అయితే స్విస్ బ్యాంకులో భారతదేశం రాజకీయ నాయకుల పెట్టుబడిదారుల నల్లధనాన్ని తీసుకువచ్చి ఒక్కొక్క కుటుంబానికి ఒక్కొక్క వ్యక్తికి 15 లక్షల చొప్పున వేస్తానని పేర్కొన్నారని, ఇప్పటికీ నల్లధనం తీసుకురాలేదన్నారు. పెద్ద నోట్లు రద్దు చేసిన సమయంలో దేశంలోని పరిస్థితులు మారుస్తానని దేశ పౌరులకు ఆర్థిక పరిస్థితి మెరుగుపరుస్తానని, ఉద్యోగ కల్పన చేస్తానని ఆరు నెలల సమయం అని చెప్పి లేకపోతే నన్ను ఉరి తీయమని మోడీ పేర్కొన్నారని అన్నారు. అయితే ఐక్యరాజ్యసమితి లెక్కల ప్రకారం భారత దేశ దారిద్ర్యరేఖ దిగువ స్థానాలు 129 వ స్థానంలో భారతదేశం ఉందని, మనకంటే పాకిస్తాన్ రెండు స్థానాలతో 127 స్థానంలో ఉండి మెరుగ్గా ఉందన్నారు. అలాగే శ్రీలంక కూడా మెరుగ్గా ఉందన్నారు. ఇక కొత్తగా జీఎస్టీ ఎత్తివేసామని దీని నుండి ప్రతి కుటుంబానికి పదివేల రూపాయల మిగులు వస్తుందని పేర్కొంటున్నారని, ఎవరి కుటుంబాల్లోనైనా పదివేల మిగులు వచ్చిందని ప్రశ్నించారు. అలాగే దేశవ్యాప్తంగా, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వము జిఎస్టి ఎత్తివేసినట్లు దాని నుండి ప్రజల జీవితంలో మెరుగుదల వచ్చినట్లు సంబరాలు చేసుకుంటున్నాయని జీఎస్టీని అమలు తీసుకువచ్చిందే బిజెపి ప్రభుత్వమని ఇది సిగ్గుచేటు అని, దీని పేరుతో సంబరాలు చేసుకోవడం అనాలోచిత నిర్ణయం అన్నారు. అలాగే దేశంలో 2014 ముందు అధికారంలో రావడానికి రెండు కోట్ల ప్రభుత్వ ఉద్యోగాలు తీసుకువస్తామన్నారు. ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు ఊడగొట్టి ప్రభుత్వ సెక్టార్ లోని అనేక ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలు ఊడ కొట్టిన ఘనత బిజెపికి దక్కిందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో రాకమలుపు కంటే నిరుద్యోగశాతం దేశంలో విపరీతంగా పెరిగిందన్నారు. ఇక ప్రశ్నించే తత్వం వచ్చినప్పుడు అంతా దేశంలో హిందువులు ముస్లింలు, హిందువులు క్రైస్తవుల మధ్య విభజన తీసుకొచ్చి తన పబ్బం గడుపుతుంది అన్నారు. కావున ప్రజలు ఓటు వేసే సమయంలో ప్రజా సంక్షేమ ని ఎవరు కోరుతారు మతం పేరు మీద అభివృద్ధి లేని పార్టీలకు ఓట్లు వేస్తే నిత్యం సమస్యలతో ఉంటామన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర వర్గ సభ్యులు ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వం శ్రీకాకుళం నుండి పుట్టపర్తి వరకు రైతుల భూములను కంపెనీల పేరుతో, సెజ్ పేరుతో సోలార్ కంపెనీలకు అప్పనంగా కట్టబెడుతున్నారని, ఈ విషయంలో రైతులను మభ్యపెడుతున్నారని స్వల్పకాలికంగా రైతులు లబ్ది పొందిన దీర్ఘకాలికంగా నష్టపోతారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము పత్తి దిగుమతులకు సుంకాన్ని ఎత్తివేయడంతో మన ప్రాంతాల్లో పండించిన పత్తి రైతుకు గిట్టుబాటు ధర లేక నష్టాలపాట పట్టారన్నారు. అలాగే గత సంవత్సరం మిర్చి ధర విపరీతంగా పతనం కావడంతో రైతులు అప్పుల పాలయ్యారు అన్నారు. ఈ సంవత్సరం ఉల్లి రైతు గిట్టుబాటు ధర లేకపోవడంతో పొలాల్లోనే ఉల్లిని వదిలేసుకుంటున్నారన్నారు. అలాగే పత్తికొండ ఆస్పరి ప్రాంతాల్లో టమోటా రైతుకు కిలో రెండు రూపాయలు కూడా దక్కడం లేదని, అలాగే రిటైల్ మార్కెట్లో కిలో 15 నుండి 30 రూపాయలు పలుకుతుందన్నారు. ఇవన్నీ నియంత్రించాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరు తినట్లు వ్యవహరిస్తుందన్నారు. అలాగే కర్నూల్ పశ్చిమ ప్రాంతంలో సాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని 2019 ఎన్నికల ముందు జిల్లాలోని పశ్చిమ ప్రాంతం గుండ్రేవుల వేదవతి ఆర్డీఎస్ కుడికాలు శంకుస్థాపన చేశారని మళ్లీ 2024లో అధికారంలో వచ్చి 14 నెలల సమయం కావస్తున్న వాటికోసం ఒక రూపాయి కూడా వెచ్చించలేదన్నారు. ప్రాజెక్టులు ఈ ప్రాజెక్టులో ఈ ప్రాంత ప్రయోజనాలు ఎన్నికల వాగ్దానాలుగా ప్రజలకు అందని ద్రాక్షగా మిగులుస్తున్నారన్నారు. కావున ప్రజలు సంఘటితం కావాలన్నారు. అలాగే సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా సీనియర్ నాయకులు బి రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ రైతు సంఘం నాయకులు సి హనుమంతు, సిపిఎం నాయకులు రాముడు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా సాగునీరు తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని ఎన్నికల ముందు పరిష్కరిస్తామని గెలిచిన తర్వాత మర్చిపోతున్నారన్నారు. బతకడానికి సౌకర్యాలు లేక ఆదాయం లేక గ్రామాలను వదిలి వెళ్తున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో సాగునీటి వనరులను పెంపొందించి , పరిశ్రమ నెలకొల్పి ఉపాధి కల్పించాల్సింది పోయి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. రైతాంగాన్ని విస్మరించారని సంఘటిత అసంఘటిత రంగ రంగంలో కార్మికులకు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి హామీలు అమలు చేయడం లేదన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ అంగన్వాడీ టీచర్లకు ఆశ వర్కర్లకు గత ప్రభుత్వంపై పోరాడిన సమయంలో నాడు సమ్మె టెంట్లు దగ్గరకు వచ్చి తాము అధికారంలో వచ్చిన 100 రోజుల్లో తమ డిమాండ్లు నెరవేరుస్తామని తమకు మహిళలంటే ఎంతో ప్రాధాన్యత ఇస్తామన్నారు. ముఖ్యంగా పట్టణంలో చేనేత వర్గాల పరిస్థితి నానాటికి దిగజారుతుందని, వారి జీవితాల్లో మెరుగు చేసే చర్యలు చేపట్టడం లేదన్నారు. అన్ని వర్గాల సమస్యలపై చర్చించి వారిని పోరాటాల వైపు మళ్ళింప చేసి పరిష్కారం చేసేలా పోరాటాలకు పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దకడబూరు సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న వివిధ ప్రజాసంఘాల నాయకులు లక్ష్మి నరసయ్య, అబ్దుల్లా, రమేష్, కృష్ణ, తిమ్మన్న, రాజా, రమేష్, చిన్నన్న ఆంథోనీ నబి రసూల్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నుంచి బరిలోకి దిగుతా

## భోజ్‌పురి గాయని మైథిలి ప్రకటన

**పాట్నా,**

బిహార్ జానపదంలో భోజ్‌పురీ పాటలు పెట్టింది పేరు. అక్కడి ప్రజల్లోనూ వీటికి విపరీతమైన క్రేజ్ ఉంటుంది. తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో పలువురు భోజ్‌పురి గాయకులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. అన్ని పార్టీలూ వీరిని రంగంలోకి దించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. భాజపా నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రముఖ జానపద గాయని మైథిలీ ఠాకుర్ (25) ఇప్పటికే వెల్లడించారు. భాజపా సీనియర్ నేతలు వినోద్ తావ్డే, కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్‌లతో భేటీ అనంతరం ఈ యువ గాయని మీడియాతో మాట్లాడారు. ఇది తనకు భిన్నమైన ప్రయాణమని.. ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. మరో ప్రముఖ గాయని శిల్పి రాజ్ కూడా కేంద్ర మంత్రి, రాష్ట్రీయ లోక్‌జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) చీఫ్ చిరాగ్ పాసవాన్‌తో భేటీ అయ్యారు. దీంతో ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె పోటీ చేయొచ్చనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. ప్రశాంత్ కిశోర్ సారథ్యంలోని జన్ సురాజ్ పార్టీ కూడా భోజ్‌పురీ గాయకుడు రితేష్ రంజన్ పాండేను కర్గహర్ స్థానం అభ్యర్థిగా ప్రకటించింది. తాను ఈ నేలలోనే పుట్టి పెరిగానని, కళాకారుడిగా ఇక్కడ తరచూ పర్యటిస్తుంటానని చెప్పారు. ఎన్నికల్లో స్థానిక ప్రజల మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పాపులర్ భోజ్‌పురీ గాయకుడు అలోక్ కుమార్ కూడా ఇటీవలే జన్ సురాజ్‌లో చేరారు. ఎన్నికల్లో పోటీ చేసే ఉద్దేశం లేదని, రాష్ట్రంపై ప్రశాంత్ కిశోర్‌కు ఉన్న దార్శనికత కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయాలని పార్టీ అధిష్ఠానం ఆదేశిస్తే మాత్రం.. ఆలోచిస్తానని చెప్పారు. భోజ్‌పురీ సూపర్‌స్టార్ పవన్ సింగ్.. గత లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఈసారి భాజపా తరఫున భోజ్‌పుర్ జిల్లాలోని ఏదైనా ఒకస్థానం నుంచి పోటీ చేస్తారనే ప్రచారం జరిగింది.

# బీహార్‌లో వంద సీట్లలో పోటీ చేస్తాం

## ఎంఐఎం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమామ్

**పాట్నా,**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుకు 'ఇండియా' కూటమి ఎటూతేల్చి చెప్పకపోవడంతో అసదుద్దీన్ ఒవైసీ సారథ్యంలోని ఏఐఎంఎంఐ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో బిహార్‌లో 20 సీట్లలోపే పోటీ చేస్తూ వచ్చిన ఆ పార్టీ ఇప్పుడు 100 సీట్లలో పోటీ చేసేందుకు సిద్ధమవుతోంది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే, కాంగ్రెస్-ఆర్జేడీ కూటములకు ప్రత్యామ్నాయంగా తృతీయ రాజకీయ శక్తిగా ఎదిగేందుకు తాము సిద్ధమవుతున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమామ్ తెలిపారు. పొత్తుల కోసం లాలూ ప్రసాద్ యాదవ్ (ఆర్జేడీ అధ్యక్షుడు), తేజస్వి యాదవ్‌కు తాము లేఖ రాశామని, అయితే ఎలాంటి స్పందన రాలేదని అఖ్తరుల్ తెలిపారు. దీంతో తమ పార్టీ ఉనికికి మరింత విస్తరించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, భావసారూప్యత కలిగిన పార్టీలతో తృతీయ ఫ్రంట్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నామని, మరికొద్ది రోజుల్లో దీనిపై స్పష్టత వస్తుందని చెప్పారు. ఐఎంఐఎం 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయవతి బీఎస్పీ, ప్రస్తుతం రద్దయిన లోక్ సమతా పార్టీ (ఉపేంద్ర కుష్వాహ)తో పొత్తు పెట్టుకుంది. ఎఐఎంఐఎం 5 సీట్లు గెలుచుకుంది. పలుచోట్ల ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్ష కూటమి విజయావకాశాలను దెబ్బతీసింది. అయితే 2022లో నలుగురు ఏఐఎంఐఎం ఎమ్మెల్యేలు ఆర్జేడీలో చేరారు. బిహార్‌లోని పరీవాహక ప్రాంతంలో 17 శాతం ముస్లిం జనాభా ఉండటంతో ఆ ప్రాంతంపై ఏఐఎంఐఎం కన్నేసిందని, ఇందుకోసమే ఒవైసీ గత నెలలో సీమాంచల్ ప్రాంతంలో నాలుగు రోజుల పాటు పర్యాటించారని విశ్లేషకులు చెబుతున్నారు. కిషన్ గంజ్, అరియాలో, కతిహార్, పూర్ణియాలో గణనీయంగా ముస్లిం జనాభా ఉండటంతో ఒవైసీ ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. కాగా, ఆర్జేడీ, జేడీయూ, కాంగ్రెస్ అవకాశాలకు ఏఐఎంఐఎం గండికొడుతోందని, బీజేపీకి బీ టీమ్‌గా వ్యవహరిస్తోందని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎంఐఎం ఈసారి 100 సీట్లలో పోటీకి సన్నాహాలు చేయనుండటం ప్రాధాన్యత సంతరించుకుంటోంది. 243 మంది సభ్యుల బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా నవంబర్ 6,11 తేదీల్లో పోలింగ్ జరుగనుంది. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## తెగ కష్టపడ్డ టీమిండియా బౌలర్లు

మూడు రోజుల్లో ముగిసిపోతుందని అనుకున్న రెండో టెస్టుని నాలుగో రోజు దాకా తీసుకొచ్చింది వెస్టిండీస్.. ఇన్నింగ్స్ ఓటమి నుంచి తప్పించుకోవడమే కష్టమనుకుంటే.. ఏకంగా 121 పరుగుల లక్ష్యాన్ని భారత్ ముందు ఉంచింది. 311 పరుగుల వద్ద 9వ వికెట్ పడితే ఆఖరి వికెట్ తీసేందుకు 22 ఓవర్లు పాటు ఆపసోపాలు పడింది భారత జట్టు.. జాన్ కాంపెల్, షై హెూప్ సెంచరీలకు తోడు జస్టన్ గ్రీవ్స్, జేడన్ సీల్స్ ఆఖరి వికెట్‌కి జోడించిన 79 పరుగుల భాగస్వామ్యం కారణంగా రెండో ఇన్నింగ్స్‌లో 118.5 ఓవర్లు బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ జట్టు, 390 పరుగులకి ఆలౌట్ అయ్యింది.. తొలి ఇన్నింగ్స్ భారత జట్టు 518/5 పరుగులు చేయగా వెస్టిండీస్ 248 పరుగులకి ఆలౌట్ అయ్యింది. 270 పరుగులు వెనకబడిన వెస్టిండీస్, నాలుగో ఇన్నింగ్స్‌లో భారత్ ముందు 121 పరుగుల టార్గెట్ పెట్టింది.. వెస్టిండీస్ కెప్టెన్ రోస్టన్ ఛేజ్ 40 పరుగులతో రాణించాడు. భారత బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 2 వికెట్లు తీయగా కుల్దీప్ యాదవ్,




జస్ప్రిత్ బుమ్రా మూడేసి వికెట్లు తీశాడు. 33 ఓవర్లు బౌలింగ్ చేసిన రవీంద్ర జడేజా ఒకే వికెట్ పడగొట్టాడు. వాషింగ్టన్ సుందర్‌కి ఓ వికెట్ దక్కాయి.. భారత జట్టు ఈ ఏడాది టెస్టుల్లో 10




సెంచరీలు అప్పగించింది. గత ఏడాది కూడా భారత్‌పై ప్రత్యర్థి బ్యాటర్లు 10 సెంచరీలు చేశారు. అయితే విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో ఆడిన 8 ఏళ్లలో భారత జట్టు... ఏ ఏడాది కూడా టెస్టుల్లో 10, అంతకంటే ఎక్కువ సెంచరీలు ఇచ్చింది లేదు.. వెస్టిండీస్ జట్టు, నేపాల్ చేతుల్లో టీ20 సిరీస్



ఓడి, ఇండియాలో అడుగుపెట్టింది. అలాంటి టీమ్‌పైన 10వ వికెట్ తీసేందుకు జస్ప్రిత్ బుమ్రా, జడేజా, సిరాజ్ వంటి స్టార్లు, సీనియర్ బౌలర్లు ఉన్న టీమ్.. తెగ కష్టపడడం చూసి టీమిండియా ఫ్యాన్స్ షాక్ అయ్యారు. వెస్టిండీస్‌పైనే ఇలా ఉంటే, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ వంటి టీమ్స్‌తో మ్యాచుల సమయంలో పరిస్థితి ఏంటని? ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..



## గెలుపు ముంగిట టీమిండియా!

### సరికొత్త హిస్టరీ లిఖించనున్న గిల్ సేన
### విజయానికి మరో 58 పరుగుల దూరం
### వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 390 ఆలౌట్
### వికెట్ల వేటలో చెమటోడ్చిన భారత బౌలర్లు..

వెస్టిండీస్‌తో రెండో టెస్ట్‌లో టీమిండియా విజయం ముంగిట నిలిచింది. 121 పరుగుల లక్ష్యఛేధన కోసం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 18 ఓవర్లలో వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది. విజయానికి మరో 58 పరుగుల దూరంలో నిలిచింది. క్రీజులో కేఎల్ రాహుల్(25 బ్యాటింగ్)తో పాటు సాయి సుదర్శన్(30 బ్యాటింగ్) ఉన్నాడు. దూకుడుగా ఆడే క్రమంలో వారికన్ బౌలింగ్‌లో యశస్వి జైస్వాల్(8) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు.అంతకుముందు 173/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 390 పరుగులకు ఆలౌటైంది. జాన్ కాంప్‌బెల్(199 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్స్‌లతో 115), షైహెూప్(214 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్స్‌లతో 103) సెంచరీలతో చెలరేగగా.. జస్టిన్ గ్రీవ్స్(85 బంతుల్లో 3 ఫోర్లతో 50 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు.జైడెన్స్ సీల్స్(32)తో కలిసి జస్టిన్ గ్రీవ్స్ ఆఖరి వికెట్‌కు 79 పరుగులు జోడించాడు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(3/44), కుల్దీప్ యాదవ్(3/104) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్(2/43) రెండు వికెట్లు పడగొట్టాడు. రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌కు చెరో వికెట్ దక్కింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 518/5 భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేయగా.. వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 248 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే.వెస్టిండీస్‌ను ఆలౌట్ చేసేందుకు భారత బౌలర్లు




చెమటోడ్చారు. ముఖ్యంగా జాన్ కాంప్‌బెల్, షైహెూప్ జోడీని విడదీసేందుకు తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. తొలి ఇన్నింగ్స్‌లో 81.5 ఓవర్లు బౌలింగ్ చేసిన భారత బౌలర్లు తీవ్రంగా అలసి పోయారు. పిచ్ కూడా పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా మారడం విండీస్‌కు కలిసొచ్చింది.




కాంప్‌బెల్ కెరీర్‌లో తొలి సెంచరీ సాధించాడు. సెంచరీ అనంతరం కాంప్‌బెల్‌ను జడేజా వికెట్ల ముందు బోల్తా కొట్టించడంతో వెస్టిండీస్ 252/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో షైహెూప్ 204 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతన్ని మహమ్మద్ సిరాజ్ క్లీన్ బౌల్డ్ చేయడంతో విండీస్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. రోస్టన్ చేజ్(40), టెవిన్ ఇమ్లాచ్(12), ఖారీ పీర్రె(0)లను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయగా.. జోమెల్ వార్రికన్(3), అండర్సన్ ఫిలిప్(2)లను బుమ్రా పెలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో జైడెన్ సీల్స్‌తో కలిసి జస్టిన్ గ్రీవ్స్ పోరాడాడు. దాంతో విండీస్ 361/9 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లోనూ ఈ జోడీ సాధికారికంగా ఆడింది. ముఖ్యంగా జస్టిన్ గ్రీవ్.. భారత బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. జైడెన్ సీల్స్‌ను బుమ్రా ఔట్ చేయడంతో వెస్టిండీస్ పోరాటం ముగిసింది.



## దిగ్గజాలను వెనక్కనెత్తిన మంధానా

వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 5,000 పరుగులు చేసిన బ్యాటర్‌గా టీమిండియా బ్యాటర్‌గా స్మృతి మంధానా నిలిచింది. 2025 మహిళల ప్రపంచ కప్ 13వ మ్యాచ్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆమె ఈ ఘనత సాధించింది. ఈ మ్యాచ్‌లో స్మృతి మంధానా అర్ధ శతకం (80 పరుగులు) చేసింది. ప్రతికా రావల్‌తో కలిసి 155 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. మంధానా వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా పరుగులు చేసిన విషయంలో విరాట్ కోహ్లీ, వివ్ రిచర్డ్స్‌ను కూడా అధిగమించింది. భారత జట్టు నిర్ణీత ఓవర్లలో 330 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా జట్టు 49 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. భారత్ కు వరుసగా రెండో ఓటమి ఓదురైంది.విరాట్ కోహ్లీ , వివియన్ రిచర్డ్స్ వన్డే



క్రికెట్‌లో 5,000 పరుగులు చేయడానికి 114 ఇన్నింగ్స్‌లు ఆడారు. అయితే స్మృతి మంధానా వన్డే కెరీర్‌లో 112వ ఇన్నింగ్స్‌లో 5 వేల పరుగులు పూర్తి చేసింది. మంధానా మహిళల వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 5,000 పరుగులు పూర్తి చేసింది. అంతకుముందు ఈ రికార్డు వెస్టిండీస్ దిగ్గజ బ్యాటర్ స్టెఫానీ టేలర్ పేరిట ఉంది, ఆమె 129 ఇన్నింగ్స్‌లలో ఐదు వేల పరుగుల మార్క్ చేరుకుంది. పురుషులు, మహిళల క్రికెట్ రికార్డులను పరిశీలిస్తే, స్మృతి మంధానా అత్యంత వేగంగా 5 వేల పరుగులు పూర్తి చేసిన వారిలో మూడో స్థానంలో నిలిచింది.



ఈ విషయంలో బాబర్ ఆజం (97 ఇన్నింగ్స్‌లు), హషీమ్ ఆమ్లా (101 ఇన్నింగ్స్‌లు) మాత్రమే మంధాన కంటే ముందున్నారు. మంధానా 112 ఇన్నింగ్స్‌లతో ఈ జాబితాలో 3వ స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో బ్యాటింగ్ దిగ్గజాలైన వివ్ రిచర్డ్స్, విరాట్ కోహ్లీలు (114 ఇన్నింగ్స్)లను అధిగమించింది. ఒక క్యాలెండర్ సంవత్సరంలో 1,000 %ాణ×% పరుగులు చేసిన ప్రపంచంలోని మొదటి మహిళా క్రికెటర్ స్మృతి మంధానా. ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచ కప్ మ్యాచ్‌లో మంధాన ఈ ఘనత సాధించింది. ఈ విషయంలో ఆస్ట్రేలియాకు చెందిన బెలిండా క్లార్క్ రెండో స్థానంలో నిలిచింది. ఆమె 1997లో చేసిన 970 పరుగులు ఇప్పటివరకూ అత్యధికం. మంధానా ఈ ఏడాది వన్డేల్లో 4 సెంచరీలు చేసి తన బ్యాట్ తో రఫ్ఫాడిస్తోంది. ఈ క్రమంలో 2025లో అత్యధిక వన్డే పరుగులు చేసిన మహిళా క్రికెటర్‌గా నిలిచింది.



# స్కూల్ బస్సును ఢీ కొట్టిన లారీలు..తప్పిన ప్రమాదం

**వేములపల్లి అక్టోబర్14 అక్షర కలం**



రెండు లారీలు స్కూల్ బస్సును ఢీ కొట్టిన సంఘటన వేములపల్లి మండల పరిధిలోని శెట్టిపాలెం గ్రామం సమీపంలో అద్దంకి నార్కెట్పల్లి రహదారిపై చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మిర్యాలగూడ పట్టణంలోని ఆదిత్య పాఠశాలకు చెందిన స్కూల్ బస్సు మండలంలోని విద్యార్థులను తీసుకురావడానికి వెళ్తు శెట్టి పాలెం క్రాస్ రోడ్ వద్ద యూటర్న్ తీసుకుంటుండగా హైదరాబాద్ వైపు వెళ్తున్న కంటైనర్ వెనుక నుండి ఢీ కొట్టింది. అదే సమయంలో హైదరాబాదు నుండి మిర్యాలగూడ వైపు వస్తున్న లారీ ముందు భాగాన్ని ఢీ కొట్టింది. ఏకకాలంలో బస్సు వెనుక ముందు భాగాలను లారీలు ఢీకొట్టడంతో బస్సు డ్రైవర్ ఇరుక్కు పోయాడు. స్థానికులు, పోలీసుల సహాయంతో బయటకు లాగి ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాద సమయంలో విద్యార్థులు లేకపోవడంతో ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వేములపల్లి పోలీసులు తెలిపారు.

# సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 23 ప్రదేశాలలో ఏకకాలంలో పోలీస్ నాఖాభంది.

- జిల్లాలోకి వచ్చి పోయే అన్ని మార్గాలలో ప్రతిష్ట
- ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడమే లక్ష్యం..

... కె. నరసింహ ఐపీఎస్ ఎస్పీ సూర్యాపేట జిల్లా.

**సూర్యాపేట అక్టోబర్ 14 (అక్షర కలం):**

జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం జిల్లా నలుమూలల వచ్చిపోయే అన్ని మార్గాలలో నిర్వహిస్తున్న నాకాబంది కార్యక్రమాన్ని సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి టేకుమట్ల గ్రామం జాతీయ రహదారి ఖమ్మం హైవే పై నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారు ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన భద్రతా రక్షణ కల్పించడం లక్ష్యంగా, ఎఫెక్టివ్ పోలీస్ మరియు విజుబుల్ పోలీసింగ్ ఉద్దేశంలో భాగంగా ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు జిల్లాలోకి వచ్చి పోయే అన్ని మార్గాలను, సరిహద్దులను అష్టదిగ్బంధనం చేసి పోలీసు



నాఖాభంది నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారు తెలిపారు. ఈ నాఖాభంది ద్వారా అక్రమ రవాణా, అనుమానితుల కదలికలు, రౌడీషీటర్స్ కదలికలు, గంజాయిరవాణా చేసే వారి కదలికలు, పశువుల అక్రమ రవాణా, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా, అంతర్రాష్ట్ర అంతర్ జిల్లా నేరస్తుల కదలికలు గుర్తించి నివారించడం, నేరాలను అదుపు చేయడంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎస్పి తెలిపినారు. దీనిలో భాగంగా జిల్లాలోని 23 ప్రాంతాలలో నాకబండి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నలుమూలలా ఉన్నారు సరిహద్దు ప్రాంతాలు అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు రామాపురము ఎక్స్ రోడ్, దొండపాడు, పులిచింతల ప్రాజెక్టు, అంతర్ జిల్లా సరిహద్దు ప్రాంతాలు తిరుమలగిరి వెలిశాల, మద్దిరాల వద్ద కుంటిపల్లి, కోదాడ పట్టణం సూర్యాపేట పట్టణం, నూతనకల్ మండలం బిక్కుమల్ల నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి, పాలకీడు జాన్పాడు వద్ద మండలం మట్టపల్లి బ్రిడ్జి ఇలా అన్ని ప్రాంతాలలో ఏకకాలంలో నాకాబంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివరించారు. టేకుమట్ల వద్ద జరిగిన తనిఖీలలో సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పెన్పహాడ్ ఎస్సై శ్రీకాంత్, సూర్యాపేట రూరల్ ఎస్సై బాలు నాయక్, ఆర్ఎస్ఐ అశోక్, సిబ్బంది ఉన్నారు

# ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

## ఇంటింటికి కరపత్రం పంపిణీ



**మిర్యాలగూడ అక్టోబర్14 అక్షర కలం**

జనవరి 25 నుంచి 28 వరకు హైదరాబాదులో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఐద్వా) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి కోరారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో ఐద్వా జాతీయ మహాసభల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్ని రంగాలలో మహిళల పట్ల వివక్షత లైంగిక దాడి జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మహిళల పట్ల చిన్నచూపు ఉందని ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించే విధంగా చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. చట్టసభలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయడంతోపాటు మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా ప్రోత్సహించాలని కోరారు. మహిళలు సామాజిక, ఆర్థిక రంగాలలో అభివృద్ధి చెందాలని సూచించారు. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న సంఘటనలపై ఈ జాతీయ మహాసభలలో చర్చించి భవిష్యత్తు కార్య చరణ రూపొందించనున్నట్లు తెలిపారు. దేశ నలుమూలల నుండి సుమారు 1000 మంది మహిళలు ఈ మహాసభలకు హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ కార్యదర్శి మనుల అరుణ అధ్యక్షురాలు కొంపెల్లి కౌసల్య, సభ్యులు జి మణెమ, డి. లలిత, ఎన్. నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్తగా టార్పాలిన్ లు కప్పి ఉంచాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ అక్టోబర్ 14 వ అక్షర కలం ప్రతినిధి :**

మంగళవారం ఆమె నల్గొండ జిల్లా ,చిట్యాల మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అకాల వర్షం వల్ల వర్షానికి తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని ,ఉదయం ధాన్యాన్ని ఆరబెట్టాలని రైతులకు సూచించారు. సరైన తేమ వచ్చిన తర్వాత స్థానిక శాసనసభ్యుల సారథ్యంలో ధాన్యం కొనుగోలును ప్రారంభించడం జరుగుతుందని ఆమె తెలిపారు. రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చినట్లయితే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందవచ్చని అన్నారు. ఇందుకుగాను రైతులు ధాన్యం ఎక్కువ తేమ లేకుండా, 17% తేమ మీంచకుండా తాలు, తరుగు వంటివి లేకుండా ధాన్యాన్ని తూర్పారబట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, డి.ఎస్.ఓ వెంకటేష్ ,మార్కెటింగ్ ఏ డి ఛాయా దేవి ,ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన....- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి...

**కౌల్చారం, అక్టోబర్ 14 (అక్షర కలం):-**

సంచులు లేవు... తాళ్లు లేవు... ఆగ మేఘాల మీద ప్రజా ప్రతినిధులు లేకుండా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభం మీద ఉన్న ఉత్సాహం కొనుగోళ్ల మీద లేదని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కౌల్చారం మండలంలోని కొంగోడు, నాయిడు జలాల్పూర్, అంశాన్ పల్లి, కౌల్చారం, వరిగుంతం, అప్పజిపల్లి, పోతంశెట్టిపల్లి గ్రామాలలో సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాకు గత సీజన్ కి సంబంధించి సన్నవడ్ల బోనస్ ముప్పై రెండు కోట్ల రూపాయలను, అలాగే నర్సాపూర్ నియోజకవర్గానికి సంబంధించి ఎనిమిది కోట్ల రూపాయల బోనస్ ను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులకు చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే గతనెల కురిసిన అకాల



వర్షాల అతివృష్టి కారణంగా చేతి కొచ్చిన పంటలన్నీ నీట మునిగి రైతులు పుట్టెడు దుఃఖంలో ఉన్నారని ..రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎలాంటి ట్రాన్స్పోర్టు ఇబ్బందులు కలగకుండా అదిధికారులు చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల ధాన్యంవద్ద పెండింగ్ లేకుండా లోడింగ్ అన్ లోడింగ్ త్వరగా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం వద్ద సంచులు , సుతిల్లు,మిషన్లు అందుబాటులో ఉంచాలన్నారు,కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు,గత సీజన్ లో రైతులకు ఎరువులు దొరకక రాత్రింబవళ్ళు కేంద్రాల చుట్టూ తిరిగినా ప్రభుత్వం సరిపడ ఎరువులు అందించలేదన్నారు,ఇటీవల కురిసిన అకాల వర్షాలవల్ల సింగూరు డ్యాం లోనుండి నీళ్లను వదలడం వల్ల చాలా గ్రామాల్లో రైతులు తమ చేతికి వచ్చినటువంటి పంటలన్నీ నీట మునిగిపోవడం జరిగిందన్నారు. ఇందుకు గాను పంట నష్టాన్ని అంచనా వేయడానికివ్కేంద్రం నుండి ప్రత్యేక బృందం జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఎక్కడ నాయకులు వారిని మెదక్ చుట్టు పక్కల పరిసర ప్రాంతాల్లో నామ మాత్రంగా తిప్పి .. ఇక్కడ నర్సాపూర్ నియోజకవర్గం లోని కౌల్చారం,చిలప్ చేడ్, హత్నూర,మండలాలలో జరిగిన పంట నష్టాన్ని పరిశీలించకపోవడం బాధాకరమని గుర్తుకుచేశారు. కావున పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగి రమేష్ కుమార్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరి శంకర్ గుప్తా, మండల యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, నరేందర్ రెడ్డి, వేమారెడ్డి, కుక్కునూరు సత్యనారాయణ గౌడ్, ఇంద్రసేనారెడ్డి, రమణ ముదిరాజ్, ముత్యం ప్రవీణ్ కుమార్, చిట్యాల యాదయ్య, యాద గౌడ్, గౌరీ శంకర్, శ్రీకాంత్ రెడ్డి, మోత్కు మల్లేశం, భాను ప్రకాష్ రెడ్డి, అరె రవీందర్, సాయిని సిద్ధిరాములు, నెల్లి కిష్టయ్య, సొసైటీ చైర్మన్లు నాగూరి మనోహర్, మన్నె రాములు, చిన్నారం ప్రభాకర్, గిర్ధవర్ ప్రభాకర్, ఎంపీడీవో రహమతు ఉన్నిసా, మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి, ఏ ఈ ఓ లు నిరోష, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ఏట మధుకర్ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు

**మందమర్రి/ చెన్నూర్ అక్టోబర్ 14 అక్షర కలం ప్రతినిధి:-**



భీమారం మండల్ తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్ర రావ్ గత మూడు రోజుల క్రితం వేమపల్లి అధ్యక్షుడు ఏట మధుకర్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమంగా ఎస్సీ, ఎస్టి అట్ర సిటి కేసు పెట్టి వేధించడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న సంగతి విధితమే, వారి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించేతందుకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్ర రావు, ఏట మధుకర్ స్వగ్రామం నీల్వాయికి వెళ్లి తిరుగు ప్రయాణంలో భీమారం మండల్ లో అధ్యక్షుడు బొర్లకుంట శంకర్ మండల్ నాయకులతో కలిసి రాష్ట్ర అధ్యక్షుని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు, వేల్పుల రాజేశం యాదవ్, మాదెం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొమ్ము దుశాంత్, సెగ్గమ్ మల్లేష్ , అకుదారి శంకర్, కార్యదర్శి తాటిసమ్మ గౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జ్ లు కొమ్ము కుమార్ యాదవ్, వేల్పుల సతీష్, బూత్ అధ్యక్షులు ఆవిడ సురేష్, దుర్గం జనార్ధన్, ఆకుదారి మల్లేష్, ఆకుదారి చంద్రయ్య, మేడి విజయ తదితరులు నాయకులు పాల్గొన్నారు,

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**వలిగొండ అక్టోబర్ 14 అక్షరకలం:**

మండల వ్యాప్తంగా సోమవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి మార్కెట్ యార్డులో ఆరబోసిన ధాన్యం తడవడంతో,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు మంగళవారం అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు,వెలువర్తి ఐకెపి సెంటల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని,రైతులు ఎవరు అధైర్య పడొద్దన్నారు. జిల్లావ్యాప్తంగా 328 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ధాన్యం రవాణాకు లారీల కొరత లేకుండా



ఏర్పాట్లు చేశామని,హమాలీలు,గన్నీ బ్యాగులు,టార్పాలిన్లు,తేమ,తూకం యంత్రాలు ఇప్పటికే సిద్ధం చేశామన్నారు. ధాన్యం నిల్వ చేసేందుకు గోదాములు సిద్ధం చేశామన్నారు. ధాన్యం బస్తాలను నిల్వ చేసేందుకు అవసరమైన గోదాములను గుర్తించి పౌరసరఫరాల శాఖ సంస్థ అధికారులు రాష్ట్ర కమిషనర్ అనుమతి కోసం పంపించామన్నారు. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని తీసుకొచ్చే రైతులు నాణ్యత ప్రమాణలు పాటించి ఏ గ్రేడ్. మద్దతు ధర పొందాలన్నారు. జియో టాగింగ్ చేయించిన వాహనాల్లో మాత్రమే ధాన్యం మిల్లుకు తరలించాలన్నారు. ఆయన వెంట పౌరసరఫరాల శాఖ డిఎం హరికృష్ణ,డీఎంఓ లక్ష్మీ, మార్కెట్ కమిటి ఛైర్మెన్ భూక్యా బీమా నాయక్, తాహసిల్దార్ దశరథ,మండల వ్యవసాయ అధికారి అంజనిదేవి,ఆర్ఐ కరుణాకర్ రెడ్డి,మార్కెట్ కార్యాలయ సూపర్వైజర్ రమేష్, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో అధికారులు అలసత్వం వహించొద్దు



వలిగొండ అక్టోబర్ 14 అక్షరకలం:ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అధికారులు,ఐకెపి నిర్వాహకులు,అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని,జిల్లా రెవెన్యూ, ఆడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన వలిగొండ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు..అనంతరం మార్కెట్ కార్యాలయ కార్యదర్శి వెంకటలక్ష్మి అందుబాటులో లేకపోవడంతో (సెలవులో ఉండటంతో) ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అధికారులు అలసత్వం వహించొద్దన్నారు. మార్కెట్ యార్డులో,ఐకెపి సెంటర్లలో అధికారులు, నిర్వాహకులు,ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. రైతులకు అవసరమైన,టార్పాలిన్లు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలన్నారు. అధికారులు అలసత్వం వహించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట పౌరసరఫరాల శాఖ డిఎం హరికృష్ణ,మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమా నాయక్, తాహాసిల్దార్ దశరథ,ఆర్ఐ కరుణాకర్ రెడ్డి,మార్కెట్ కార్యాలయ సూపర్వైజర్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25న నల్లగొండలో సదర్ సమ్మేళనం

## సదర్ సమ్మేళనానికి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని ఆహ్వానించిన అఖిల భారత యాదవ సంఘం

**నల్లగొండ అక్టోబర్ 14 అక్షర కలం ప్రతినిధి :**

ఈనెల 25న నల్లగొండ %చీ+% కాలేజ్ గ్రౌండ్ లో జరిగే సదర్ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారిని యాదవ సంఘం నేతలు స్వయంగా కలిసి ఆహ్వానించారు. మంగళవారం హైదరాబాదులోని డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో నల్లగొండ జిల్లా అఖిల భారత యాదవ సంఘం నేతలు కలిశారు. ఈ సందర్భంగా సదర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే సదర్ సమ్మేళనం పోస్టర్ ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. మంత్రిని ఆహ్వానించిన వారిలో జిల్లా అధ్యక్షుడు ఏడు కొండలు,మాజీ కౌన్సిలర్ అల్లి సుభాష్ యాదవ్, గుండెబోయిన వెంకన్న యాదవ్ (దేవుని వెంకన్న), మద్ది శ్రీనివాస్ యాదవ్,గంగుల చందు వంశీ యాదవ్,బెల్లి నాగరాజు యాదవ్,చిన బోయిన వెంకన్న యాదవ్,శివ,వంశీ,లింగయ్య, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



# డిసిసి బ్యాంకర్ల సమావేశం

**సూర్యాపేట అక్టోబర్ 14 (అక్షర కలం) ప్రతినిధి :**

మొదటి త్రైమాసికం సంబంధించి ఏప్రిల్, 2025 నుండి జూన్, 2025 వరకు రుణాలకు సంబంధించి వ్యవసాయ రుణాలలో వార్షిక బడ్జెట్ 3915.15 కోట్లు కాగా, 1138.49 కోట్లు బ్యాంకు వారు ప్రజలకు ఇచ్చి 29.08 % వృద్ధి సాధించారని,దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలలో వార్షిక బడ్జెట్ 2979.48 కోట్లు లక్ష్యంగా పెట్టుకుంటే ప్రజలకు1097.63 కోట్లు ఇచ్చి 36.59 % శాతం వృద్ధి సాధించారని,ప్రాధాన్యత రంగాలలో 9723.13 కోట్లు లక్ష్యంగా పెట్టుకుంటే ఇందులో మొదటి మూడు నెలలలో 2871.33 కోట్లు ప్రజలకు అందించి 29.53% శాతం వృద్ధి సాధించారని మొత్తం వ్యవసాయ రుణాలు వార్షిక బడ్జెట్ 6914.63 కోట్లు లక్ష్యంగా పెట్టుకుంటే మొదటి మూడు నెలలలో 2236.12 కోట్లు ప్రజలకు అందించి 32.34% శాతం వృద్ధి సాధించారని వివరించారు. ఇతర ప్రాధాన్యత రంగాలలో వార్షిక బడ్జెట్ 2196.61 కోట్లు లక్ష్యంగా పెట్టుకుంటే మొదటి మూడు నెలలలో 971.95 కోట్లు ప్రజలకు అందించి 44.25% శాతం వృద్ధి సాధించారని మొత్తం జిల్లా ప్రణాళికలో వార్షిక బడ్జెట్ 11919.74 కోట్లు లక్ష్యంగా పెట్టుకుంటే మొదటి మూడు నెలలలో 3843.28 కోట్లు ప్రజలకు అందించి 32.24% శాతం వృద్ధి సాధించారని వివరాలు తెలిపారు. ఈ సమావేశానికి ఆర్బిఐ ఎల్డిఓ గోమతి, నాబార్డ్ జిల్లా మేనేజర్ రవీంద్ర నాయక్, డీఏవో శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం నాయక్, సంక్షేమ అధికారులు శంకర్, శ్రీనివాస్ నరసింహారావు జిల్లాలోని రీజినల్ బ్యాంకు మేనేజర్లు తదితరులు హాజరయ్యారు.




# డిసిసి అధ్యక్షుల ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల అభిప్రాయ సేకరణ:


హైదరాబాద్: అక్టోబర్ 14, ( అక్షర కలం)

డిసిసి అధ్యక్షుల ఎన్నిక సందర్భంగా అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేవెళ్ల పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనేక మంది కాంగ్రెస్ నాయకులు పాల్గొని తమ తమ అభిప్రాయాలను వెల్లబుచ్చారు. ఈ కాంగ్రెస్ పార్టీ నాయకుల అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి హాజరైన ఏఐసిసి సభ్యుడు ఎంపీ రాబర్ట్ బ్రూస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, పీసీసీ ఉపాధ్యక్షులు వినయ్ రెడ్డి, విజయ రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ ఒబెదుల్లాకొత్వాల్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రాష్ట్ర టియుఎఫ్ఐడిసి కార్పొరేషన్ ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక










## ఒక్క ముద్దు సనసన్నివేశం లేదు

### తెలుసుకదా ట్రైలర్ విడుదలలో సిద్ధూ

సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా రూపొందిన రొమాంటిక్ డ్రామా మూవీ 'తెలుసు కదా' రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. ఈ మూవీ అక్టోబరు 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను సోమవారం విడుదల చేశారు ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో టీమ్ పంచుకున్న విశేషాలివి. సిద్ధూతో రొమాంటిక్ సినిమా తీయాలనే ఆలోచన ఎలా వచ్చిందన్న ప్రశ్నకు ఈ కాన్సెప్ట్‌కు సిద్ధూ అయితేనే న్యాయం చేయగలరని అనిపించింది. ఈ సినిమా షూటింగ్ చాలా ఎంజాయ్ చేశాం అని దర్శకురాలు నీరజ కోన అన్నారు. మొదట చూపిన ప్రచార చిత్రాలకు ఇప్పుడు రిలీజ్ చేసిన వాటికి సంబంధం లేనట్లు ఉంది? కావాలనే అలాంటి పోస్టర్స్ రిలీజ్ చేశారా? అని అడగ్గా కావాలని చేసింది కాదు. సినిమా ప్రారంభించినప్పటి నుంచి ప్రచార చిత్రాలు విడుదల చేస్తూ వచ్చాం అని సిద్ధూ అన్నారు. షూటింగ్ చేసే క్రమంలో కొన్ని మార్పులు చేశాం. అందుకే అలా డిఫరెంట్‌గా ఉన్నాయి. ట్రైలర్‌తో కథను చెప్పాలని అనుకున్నాం. దీపావళికి పోటీ చాలా ఉంది. ఆ సమయంలోనే విడుదల చేయడం రిస్క్ అనిపించడం లేదా? అంటే.. రిస్క్ ఉన్నచోటే విజయం ఉంటుంది. నా గత చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఒక సినిమా నన్ను కింద పడేస్తే.. మరొకటి టాప్‌లో చేర్చుతుందని నమ్ముతాను. ఈ సినిమాలో పాత్ర 'టిల్లు' పాత్రను పోలి ఉందా? అని అంటే...దానికి, దీనికి సంబంధం ఉండదు. ఇందులో దానికి మించిన వినోదం ఉంటుందన్నారు. ఎప్పుడూ ఇద్దరు హీరోయిన్లతో మూవీ చేస్తున్నారని ఎందుకని అడిగితే...నేను ఇప్పటివరకూ ఇద్దరు హీరోయిన్లతో చేసింది ఒకే సినిమా 'కృష్ణా అండ్ హిజ్ లేడీ'. దానిలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారు. 'టిల్లు స్క్వేర్'లో అతిథి పాత్రలో మరో హీరోయిన్ ఉన్నారంతే. లవ్ స్టోరీ కాబట్టి దానికి తగినట్లే తెరకెక్కించారు. ఇందులో ముద్దు సన్నివేశాలు లేవు. ఒక్క ముద్దు సీన్ కూడా ఉండకూడదు అని కథ చెప్పినప్పుడే నీరజకు కండీషన్ పెట్టా. ఇది ఫ్యామిలీ మూవీ. ఇద్దరు హీరోయిన్లు, దర్శకురాలు, నిర్మాత.. అందరూ మహిళలే.. వాళ్లందరితో వర్క్ చేయడం సరదాగా అనిపించింది. రాశీ ఖన్నా అయితే క్లైమాక్స్‌లో నేను చేయను అని 40 నిమిషాలు సెట్ నుంచి వెళ్లిపోయింది. 'నా బాయ్‌ఫ్రెండ్ ఇలా చేస్తే నేను అంగీకరించను' అని పక్కకి వెళ్లి కూర్చొంది. ఇది కేవలం పాత్ర అని చెప్పి తీసుకొచ్చాను. సెట్‌లో 16 మంది మహిళలు ఉండేవారు.





## డిజైనర్ మనీశ్ మల్హోత్రా ఇంట్లో దీపావళి వేడుకలు

### సినీ ప్రముఖులతో పాటు నీతా అంబానీ హాజరు

భారతీయులు అత్యంత ఘనంగా జరుపుకునే పండగల్లో దీపావళి ఒకటి. ప్రస్తుతం ఈ పండగకి వారం రోజులే సమయం ఉండటంతో దేశవ్యాప్తంగా సంబరాలు మొదలయ్యాయి. ప్రజలు తమ ఇళ్లను అందంగా అలంకరించుకోవడం ప్రారంభించేశారు. వెలుగుల పండగను తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో జరుపుకునేందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. ఇక బాలీవుడ్ ఇండస్ట్రీలో దీపావళి సందడి వారం ముందే వచ్చేసింది. తారలు పార్టీలంటూ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా ప్రముఖ డిజైనర్ మనీశ్ మల్హోత్రా తన ఇంట్లో.. స్నేహితులు, కుటుంబ సభ్యులకు దివాళి పార్టీ ఇచ్చారు. ఈ పార్టీకి పలువురు బీటౌన్ తారలు హాజరై సందడి చేశారు. కరీనా కపూర్ , హేమ మాలినీ, జెనీలియా, కరణ్ జోహార్, రేఖ, ప్రీతి జింటా, అనన్య పాండే, కృతి సనన్, కాజోల్, అదితిరావ్ హైదరి, వాణీ కపూర్, సొనాక్షి సిన్హా, జహీర్ ఇక్బాల్, మలైకా అరోరా, సారా అలీఖాన్, ఖుషీ కపూర్, సుహానా ఖాన్ తదితరులు పార్టీకి హాజరయ్యారు. భారత్‌లోనే అత్యంత సంపన్నుడు ముకేశ్ అంబానీ కుటుంబం కూడా ఈ పార్టీలో మెరిసింది. నీతా అంబానీ, రాధిక మర్చంట్ దివాళీ పార్టీకి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక దుస్తుల్లో అందరినీ ఆకర్షించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

## విశ్వక్ సేన్‌తో నిహారిక రొమాంటిక్ మూమెంట్..

టాలీవుడ్‌లో మెగా కుటుంబం గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. చిరంజీవి మెగాస్టార్‌గా ఓ వెలుగు వెలుగుతుండగా, ఆయన బాటలో ఇండస్ట్రీకి వచ్చిన చాలా మంది హీరోలు అశేష ప్రేక్షకాదరణ సంపాదించారు. ఈ ఫ్యామిలీ నుండి హీరోలు చాలా మంది ఇండస్ట్రీకి వచ్చిన హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది మాత్రం మెగా డాటర్ నిహారిక కొణిదెల మాత్రమే. తొలుత యాంకర్‌గా రాణించిన ఈ భామ హీరోయిన్‌గా పలు సినిమాల్లో నటించినా పెద్దగా విజయాలను అందుకోలేకపోయింది. అయితే ఇటీవల నిర్మాతగా మారిన ఆమెకు ఆ రంగంలో మంచి విజయం దక్కింది. ప్రస్తుతం సినిమాలతో పాటు నిర్మాతగా కూడా బిజీగా గడుపుతోందిఇలాంటి సమయంలో నిహారిక, టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్‌తో కలిసి ఉన్న ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో ఇద్దరూ రొమాంటిక్‌గా కనిపించడంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. "ఇది ఎప్పుడు షూట్ చేశారు?", "ఇద్దరికీ ముందే పరిచయం ఉందా?" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.అయితే ఆ వీడియో చూస్తే ఇద్దరూ సినీ ఇండస్ట్రీలోకి రాకముందు చేసిన వీడియో అని అర్థమవుతోంది. అయినప్పటికీ ఈ పాత వీడియో మళ్లీ బయటకు రావడంతో అభిమానుల్లో పెద్ద చర్చకు దారితీసింది.





## యువ హీరో ప్లాన్ చేసిన రవితేజ బయోపిక్..

సినిమా రంగంలో గత కొన్నేళ్లుగా బయోపిక్‌లు ట్రెండ్‌గా మారాయి. ప్రముఖుల జీవిత కథలను తెరపై చూపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు దర్శకులు. 'మహానటి' సావిత్రి బయోపిక్‌తో దర్శకుడు నాగ్ అశ్విన్ బ్లాక్‌బస్టర్ హిట్ సాధించిన తర్వాత తెలుగులో పలు బయోపిక్‌లు వచ్చినా, అవి ఆ స్థాయిలో విజయం సాధించలేదు. అయితే ఈ టాపిక్ మళ్లీ చర్చల్లోకి రావడానికి కారణం యంగ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ . తాజాగా తన సినిమా 'తెలుసు కదా' ప్రమోషన్స్‌లో భాగంగా సిద్ధు, మాస్ మహారాజ రవితేజ తో ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవితేజపై తన అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా అసిస్టెంట్ డైరెక్టర్‌గా మొదలై, చిన్న పాత్రల నుంచి హీరోగా ఎదిగిన రవితేజ గారి జర్నీ నాకు చాలా ఇన్‌స్పైరింగ్‌గా అనిపించింది. అందుకే ఆయన బయోపిక్ చేయాలని ఒకప్పుడు సీరియస్‌గా ప్లాన్ చేశాను అని సిద్ధు తెలిపారు.



## డ్యూడ్.. నాకో సవాలు!

'ప్రేమలు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది మలయాళీ సోయగం మమిత బైజు. ప్రస్తుతం ఈ భామ 'డ్యూడ్' చిత్రంలో ప్రదీప్ రంగనాథన్ సరసన కథానాయికగా నటిస్తున్నది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా కథానాయిక మమితబైజు చిత్ర విశేషాలను పంచుకుంది. 'ప్రేమలు' విడుదల తర్వాత చిత్ర దర్శకుడు కీర్తిశ్వరన్ తనను సంప్రదించాడని, కథ బాగా నచ్చడంతో వెంటనే అంగీకరించానని చెప్పింది. ఈ సినిమాలో తాను కురల్ అనే అమ్మాయి పాత్రలో కనిపిస్తానని, కథాగమనంలో తన క్యారెక్టర్‌కు చాలా ప్రాధాన్యత ఉంటుందని పేర్కొంది. 'ఇప్పటివరకు ఈ తరహా పాత్ర చేయలేదు. కురల్ నిజాయితీపరురాలైన అమ్మాయి. తను అందరితో స్నేహంగా ఉంటుంది. ముక్కుసూటిగా మాట్లాడుతుంది. ఈ పాత్ర చేయడం ఓ సవాలు' అని చెప్పింది. ఈ సినిమాలో కొన్ని ఎమోషనల్ సీన్స్‌కు సంబంధించిన సంభాషణలను రాత్రంతా ప్రాక్టీస్ చేశానని, షూటింగ్ వెళ్లే ముందు పూర్తిగా ప్రిపేర్ కావడం అలవాటు చేసుకున్నానని మమితబైజు తెలిపింది.



# పార్టీ క్రమశిక్షణే ప్రమాణం...!

## - ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ఎంపికపై అభిప్రాయ సేకరణ
## - పాలేరు నియోజకవర్గ నాయకుల అభిప్రాయాలు సేకరించిన ఏఐసీసీ, పీసీసీ అబ్జర్వర్లు

**అక్షర కలం/ పాలేరు:**

పాలేరు : ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) ఎంపిక ప్రక్రియ వేగం పుంజుకుంది. ఏఐసీసీ ఆదేశాల మేరకు, పీసీసీ సూచనల ప్రకారం మంగళవారం అభిప్రాయ సేకరణ సమావేశాలు నిర్వహించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ... జిల్లాలో అందరికీ ఆమోదయోగ్యమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయాల నే ఉద్దేశంతో ఈ సమావేశాలు చురుగ్గా సాగాయి.ఉదయం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డిపల్లిలో ఉన్న అమ్మ ఫంక్షన్ హాల్లో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, తిరుమలాయపాలెం మండలాల బ్లాక్ కాంగ్రెస్ నాయకులతో ప్రత్యేక సమావేశం జరిగింది. పార్టీ భవిష్యత్ దిశ, క్రమశిక్షణ, నాయకత్వం అవసరాలపై నాయకులు తమ అభిప్రాయాలు వెల్లడిం చారు.మధ్యాహ్నం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్లో నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు చెందిన బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మరో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఏఐసీసీ అబ్జర్వర్ మహేంద్ర జినీ, పీసీసీ అబ్జర్వర్లు పాల్గొని నాయకులతో సమీక్ష జరిపారు. అభిప్రాయ సేకరణ అనంతరం పరిశీలకులు మాట్లాడుతూ... డీసీసీ అధ్యక్షుని ఎంపికలో అందరికీ ఆమోదయోగ్యమైన, పార్టీ పట్ల నిబద్ధత కలిగిన, క్రమశిక్షణతో ఉన్న నాయకుడినే ఎంపిక చేస్తామని తెలిపారు. పార్టీ ఐక్యతను కాపాడుతూ, త్యాగం చేసిన, ప్రజలతో మమేకమైన నాయకత్వం అవసరమని స్పష్టం చేశారు. జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కాంగ్రెస్ శక్తిని పునరుద్ధరించేందుకు సమన్వయంగా పని చేయాలని అబ్జర్వర్లు సూచించారు. ఈ సమావేశాల్లో ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు ప్రోత్సాహమేల.?

- పలు రెస్టారెంట్లు వ్యభిచారానికి సైతం తోడ్పాటు
- రోజుకు రూ.వేలల్లో పలు రెస్టారెంట్ల అక్రమ ఆదాయం
- పేద దోవ పెట్టిస్తున్న పలు రెస్టారెంట్లు
- ఉదాసీనంగా పోలీసు సిబ్బంది

**అక్షర కలం/ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో:**



– ఖమ్మం: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నేటి సమాజంలో అక్రమ ధనార్జన కోసం రెస్టారెంట్లు సైతం పెడదోవలో వెల్తూ రోజుకు రూ.వేలల్లో సంపాధిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బోజనప్రియులకు మంచి ఆహారం అందిస్తామని ఏర్పాటు చేసిన పలు రెస్టారెంట్లు ధనార్జన కోసం తప్పుడు మార్గాల్లో ముందుకు సాగుతున్నాయి. ఆహారం కోసం వచ్చిన వారి కోసం అన్ని వసతులు కల్పించాలని స్వార్థపు ఆలోచనలు చేస్తూ.. అక్రమ సంపాదన కోసం అక్రమ సంబంధాలకు సైతం తోడ్పాటు కల్పిస్తున్నాయని వార్తలు వినిపిస్తున్నాయి. అన్ని రకాల ప్రజల ఆహారం కోసం అనుమతులు ఇస్తే..ఇదే అదనుగా పలు రెస్టారెంట్లు వ్యభిచారం కోసం వచ్చే వారికోసం గంటకు ఇంత అన్నట్లు కింద రెస్టారెంట్లు పెట్టి పైన గదులను అసాంఘిక కార్యకలాపాలకు అవకాశాలు కల్పిస్తున్నారనే ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి. ఇది ఇలానే కొనసాగితే యువత సైతం తప్పు దోవ పట్టే అవకాశాలు లేకపోలేదు. ఈ విషయం తెలిసినప్పటికీ ఉన్నతాధికారులు చూసీ చూడనట్టు వ్యవహరించడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు ఇటువంటి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బాణాసంచా విక్రయదారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి : మున్సిపల్ కమిషనర్




**చిట్యాల : (అక్టోబర్ 14) అక్షర కలం, ప్రతినిధి**

చిట్యాల మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన క్రాకర్స్ దుకాణదారులు విధిగా ట్రేడ్ లైసెన్స్ పొందడంతో పాటు ప్రభుత్వ అనుమతులు అన్ని పాటించాలని మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను మంగళవారం ప్రకటనలో తెలిపారు. దీపావళి సందర్భంగా క్రాకర్స్ విక్రయించే వ్యాపారులు విధిగా ట్రేడ్ లైసెన్స్ పొందడంతో పాటు ఫైర్ శాఖ అనుమతులు తీసుకోవాల్లని అలాగే గృహ సముదాయాలకు దూరంగా దుకాణాలను ఏర్పాటు చేసుకొని విక్రయించాలని తెలిపారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా క్రాకర్స్ షాపులను నిర్వహిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై , బెల్ట్ , ఐడి కార్డ్ , షూ పంపిణీ...




**అక్షర కలం, ప్రతినిధి**

నాగార్జున సాగర్ హిల్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో మంగళవారం నాడు విద్యార్థిని విద్యార్థులకు టై,బెల్ట్, ఐడి కార్డు, షూ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు మండల విద్యాధికారి తరి రాము బహుకరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శేషు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ , ఉపాధ్యాయులు ప్రసాద్ ,సతీష్, నరసింహారావు , వెంకన్న రేణుక, సంధ్య మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పాల్గొనడం జరిగింది.

# జ్వరంతో ఇంటర్ విద్యార్థిని మృతి

**మందమర్రి / చెన్నూర్ అక్టోబర్ 14 అక్షర కలం ప్రతినిధి:-**

మందమర్రి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వెంకటాపూర్ కు చెందిన చిట్టవేణ అశ్విత (17) అనే విద్యార్థిని మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతూ మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందింది. దసరా సెలవులకు అమ్మమ్మ ఊరైన బెల్లంపల్లి మండలం లోని ఆకెనపల్లికి వెళ్ళిన ఆమె, అనారోగ్యం పాలవడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు మంగళవారం తెలిపారు.



# మీ స్వరం - మీ దార్శనికత - మా భవిష్యత్తు

## రాష్ట్ర సమాచార పౌర సంబంధాల కమిషనర్ ప్రియాంక

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14:**




తెలంగాణ రైసింగ్ విజన్ 2047లో భాగంగా మీ స్వరం - మీ దార్శనికత - మా భవిష్యత్తు నినాదంతో రాష్ట్ర పౌరులు రాష్ట్ర పురోగతిని ఊహించుకునే అంశాన్ని ప్రభుత్వంతో పంచుకోవాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల కమిషనర్ ప్రియాంక ప్రకటనలో తెలిపారు. 2047 నాటికి భారతదేశం 100 సంవత్సరాల స్వాతంత్రం జరుపుకునే నాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, రూపొందించే దీర్ఘకాలిక రోడ్డు మ్యాప్ - తెలంగాణ రైసింగ్ విజన్ - 2047 అంశాలతో డాక్యుమెంటరీ తయారీలో భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 10వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్ఆర్ఐ లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగి ఈ సర్వేలో పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. అక్టోబర్ 25వ తేదీ వరకు జరిగే విజన్ 2047 సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్ క్యూఆర్ కోడ్ లను తమ కార్యాలయాలలో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రానున్న రోజులలో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం రూపొందిస్తున్న తెలంగాణ రైసింగ్ విజన్ - 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని తెలిపారు.

# సిఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14:**

జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో లక్ష్యసాధనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తిచసే విధంగా ఆయా రైస్ మిల్లర్ల నిర్వాహకులు



కృషి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు రైస్ మిల్లర్లను సమన్వయం చేసుకుంటూ లక్ష్యాలను పూర్తి చేసే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వం ఖరీఫ్ 2025- 26 సంవత్సరానికి సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టేందుకు సన్నాహాలు చేస్తుందని, ఈ నేపథ్యంలో రైస్ మిల్లులలో సిఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. బ్యాంకు గ్యారంటీ, డిఫాల్టర్ గా ఉన్న రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించడం జరగదని తెలిపారు. అనంతరం రైస్ మిల్లుల వారీగా పెండింగ్ ఉన్న సిఎంఆర్ లక్ష్యాల వివరాలను సమీక్షించి త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి

## జిల్లా కలెక్టర్ కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట అక్టోబర్ 14 అక్షర కలం ప్రతినిధి :**

బెస్ట్ అవైలబుల్ పాఠశాలలపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి, మైనారిటీ, వృద్దులు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ తో కలిసి మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్ సి, ఎస్ టి,మైనారిటీ సంక్షేమ , విద్యా శాఖ అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత సంక్షేమ శాఖల అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న విద్య, భోజనం, వారి సంక్షేమం పట్ల సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని చెప్పారు.అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బెస్ట్ అవైలబుల్ పాఠశాలలపై జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేస్తూ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో విద్యార్థులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నదని, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యం సమస్యలను త్వరలోనే ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని,యాజమాన్యం సైతం సామాజిక భాద్యతగా పేద విద్యార్థుల చదువుకు సహకరించాలని కోరారు. జిల్లాల కలెక్టర్లు బెస్ట్ అవైలబుల్ పాఠశాలలను నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం , ఇతర మౌలిక వసతుల అమలుపై పరిశీలించాలని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యాబోధన కొనసాగించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కుఎస్ టి సంక్షేమ అధికారి శంకర్, ఎస్ సి సంక్షేమ అధికారి దయానంద రాణి, డి ఈ ఓ ఆశోక్ హాజరయ్యారు.

# ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలానికి చెందిన బెల్లం శ్రీనివాస్ గారు గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవ

**అక్షర కలం/పాలేరు:**

గత ఆరు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం మండల పార్టీ అధ్యక్షుడుగా ఎనలేని కృషి చేసి మంచి మెజారిటీనీ అందించారు.వారు ప్రత్యక్షంగా మండల ప్రజల మనసు



గెలిచి సొసైటీ డైరెక్టర్ గా, ఎంపిటిసీగా,సర్పంచ్ గా, జెడ్పీటీసిగా విజయం సాధించారు తెలంగాణ రాష్ట్ర జెడ్పిటిసిల సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు . గత పదేళ్లుగా అధికార పార్టీకి చెందిన వారు అనేక ఇబ్బందులకు గురి చేసిన, ఎన్నో ప్రలోభాలకు యత్నించినా, పార్టీ మార్పు కోసం ప్రయత్నించినా, నమ్ముకున్న కార్యకర్తల కోసం, కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ కోసం, పార్టీ మారకుండా పార్టీకి సేవ చేస్తున్నారు.గత జిల్లా పరిషత్ ఎన్నికల్లో డబ్బు, అధికారాన్ని అడ్డుపెట్టుకున్న, జిల్లాలో గెలిచిన మూడు స్థానాల్లో తిరుమలాయపాలెం మండలం నుంచి 900 ఓట్ల మెజారిటీ తో కాంగ్రెస్ జెండా ఎగరేశారు. బెల్లం శ్రీనివాస్ గారి సేవలకు తగిన గౌరవం ఇచ్చి ఇంకా మరింత సేవాలందించటానికి కాంగ్రెస్ అధిష్టానం డీసీసీ పదవి ఇవ్వాలని దరఖాస్తు ను అందజేశారు.

# రైతులు ఇబ్బంది పడకుండా తగు చర్యలు తీసుకోవాలి

## మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చిట్యాల: (అక్టోబర్ 14) అక్షర కలం, ప్రతినిధి**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని వసతులను అధికారులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం చిట్యాల పట్టణ కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు రైతుల వద్ద నుండి తేమ తగు మోతాదు లో ఉన్న ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేసి వాహనాలలో తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తుండడం వల్ల కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం చేయకుండా కేంద్రాల్లో నుంచి షిఫ్ట్ చేయడానికి తగిన ట్రాన్స్పోర్ట్ సౌకర్యాన్ని కలిగి ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు పట్టాలు అందించి వర్షాల బారి నుంచి ధాన్యాన్ని కాపాడుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాల బారి నుండి ధాన్యాన్ని ఏ విధంగా సంరక్షించుకోవాలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జెసి శ్రీనివాస్, ఆర్డీవో అశోక్, డిఎం గోపికృష్ణ, డిఎస్ఓ శ్రవణ్ కుమార్, మార్కెట్ ఏడి, చిట్యాల ఇన్చార్జ్ తహసిల్దార్ విజయలక్ష్మి, సింగిల్ విండో కార్యదర్శి బ్రహ్మచారి, నాగరాజు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు అక్రమిస్తే కటిన చర్యలు!!

## ఖమ్మం రూరల్ మండల ఆర్.ఐ ప్రసాద్



**అక్షర కలం/ పాలేరు:**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బారుగూడెం గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ కొందరు ప్రైవేటు వ్యక్తులు ఫెన్సింగ్ వేసి విలువైన భూమిని ఆక్రమించాలని ప్రయత్నం చేయగా విశ్వాసనీయ సమాచార వర్గాల ద్వారా సమాచారం అందడంతో సత్వరమే స్పందించిన రెవెన్యూ అధికారులు ఆర్.ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి భూమిని స్వాదీనం చేసుకోవడం జరిగింది అదే విధంగా ప్రభుత్వ భూమినీ ఆక్రమించాలని చూస్తే ఎంత పెద్దవారినైనా వదిలే ప్రసక్తే లేదని,ఆక్రమణలు తొలగించడమే కాకుండా ఆక్రమణలకు పాల్పడ్డ వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని మండల రెవెన్యూ అధికారి రాంప్రసాద్ హెచ్చరించారు.%ఇది ఇలా ఉండగా ఒకవైపు రూరల్ మండల రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమినీ ఆక్రమించుకున్న అక్రమార్కుల భరతం పడుతుంటే పక్కనే ఉన్న అర్బన్ మండలంలో వందల కోట్ల ఎన్నెస్పీ భూములు ఆక్రమణకు గుర్రై,లీజులు ముగిసినప్పటికీ ఆ భూములను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న ఇరిగేషన్ అధికారులకు అర్బన్ మండల రెవిన్యూ అధికారులు సహకరించక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

# ఒప్పంద సేవల పద్ధతిలో పోస్టుల భర్తీ

**అక్టోబర్ 18న వాక్-ఇన్ ఇంటర్వ్యూ**

**జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం పర్యవేక్షకులు డా, ఎం కోటేశ్వర్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14:**

తెలంగాణ వైద్య విధాన పరిషత్, జిల్లా ఆసుపత్రుల ప్రధాన అధికారి కార్యాలయం పరిధిలోని ఆసుపత్రులలో ఒప్పంద సేవల పద్ధతిన పని చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం పర్యవేక్షకులు డా, ఎం కోటేశ్వర్ ప్రకటనలో తెలిపారు. 8 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు (2 జనరల్ మెడిసిన్, 1 గైనకాలజిస్ట్, 2 అనస్తీషియాలజీ, 1 పల్మనరీ మెడిసిన్, 2 పీడియాట్రిక్స్) పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందని, అభ్యర్థులు ఎంబిబిఎస్ తో పాటు సంబంధిత స్పెషలిటీలో డిగ్రీ, డిప్లమా కలిగి ఉండి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లో నమోదు కాబడి ఉండాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు అక్టోబర్ 18వ తేదీ ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎఫ్ – 24 లో గల జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయంలో పూర్తి ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ ప్రతులతో హాజరు కావాలని, ఇతర వివరాలకు వెబ్ సైట్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ చూపిన మైనార్టీ గురుకుల విద్యార్థులు...

**అక్షర కలం అనుముల మండలం..**

రాష్ట్రస్థాయి 69వ అండర్ 19 ఎస్ జి ఎఫ్ కాబట్టి పోటీలో తెలంగాణ ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల అనుముల హాలియా బాయ్స్ – 1 విద్యార్థులు నడ్డి వెంకటేష్ , షేక్ వహీదు లు ప్రతిభ ప్రదర్శించారు. ఈ పోటీలో తృతీయ బహుమతి పొంది ప్రతిభ చూపిన క్రీడాకారులను కళాశాల ప్రిన్సిపాల్ ఫారుక్ మహమ్మద్, అధ్యాపకులు డాక్టర్ మస్న వేణుగోపాల్, కోమటి రామకృష్ణ, బి వెంకన్న, బి గోవర్ధన్, అతియా సమీనా శ్రీలత మరియు పి ఈ టి శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ శ్రీనయ్య, డిప్యూటీ వార్డెన్ సయ్యద్ అభినందించారు.





# రైతులు నష్టపోకుండా చూస్తాం

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

## మండలం లో పలు గ్రామాలలో. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వీరేశం



**చిట్యాల: (అక్టోబర్ 14) అక్షర కలం , ప్రతినిధి**

రైతు పండించిన పంట ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే యు వేముల వీరేశం అన్నారు. నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్ద కాపర్తి, చిన్నకాపర్తి, ఆరెగూడెం గ్రామలలో %ూజా% ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రారంభించారు. అనంతరం పెద్దకాపర్తి గ్రామంలో ఆకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు నష్టపోకుండా రికార్డులను నమోదు చేస్తున్నామన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, గతంలో రైతులను రైస్ మిల్లర్లు ఇబ్బంది పెట్టారని, అటువంటి ఇబ్బంది లేకుండా ప్రతి రైతు ధాన్యం బస్తాలపై గుర్తింపు నెంబర్ వేసి రైతుల నష్టపోకుండా చూస్తామన్నారు. రైతు పండించిన పంట లోనీ తేమను పరీక్షించి రికార్డులలో నమోదు చేస్తున్నామన్నారు దళారులకు తావు లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు తమ పంటను అమ్మాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కాట%శీ% వెంకటేశం, సింగిల్ విండో చైర్మన్ రఘుమా రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసయ్య, జడల చిన్న మల్లయ్య, ఆవుల సుందర్, పిశాటి బీస్మారెడ్డి, అంజిరెడ్డి, కోసనం అశోక్, తదితరులు పాల్గొన్నారు..

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక – ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14:**

బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక – ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యాబోధన కొనసాగించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షించాలని, ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ సహాయ అధికారి పురుషోత్తం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాగు నీటి కోసం రోడెక్కిన నాగార్జున సాగర్ పైలాన్ కాలనీ వాసులు....



**అక్షర కలం,**

నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీ లోని కొన్ని వార్డులలో గత ఏడు రోజుల నుండి మోటర్లు రిపేరు అయిన కారణంగా మంచినీటి సరఫరా లేకపోవడంతో ప్రజలతో కలిసి పైలాన్ కాలనీ బైపాస్ లో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ హీరేకార్ రమేష్ జి రాస్తా రోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ జి మాట్లాడుతూ గత వారం రోజుల నుండి మంచి నీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని అధికారులు గమనించకపోవడం సోచనీయమన్నారు కూలి పని చేసే పేద ప్రజలకు మంచినీటి సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు గత ఏడు రోజులుగా మోటార్ రిపేర్ చేయకుండా ఎన్ఎస్పి అధికారులు సమయాన్ని వృధా చేస్తున్నారని ఆరోపించారు .ఇప్పటికైనా అధికారులు మోటర్లు రిపేరు చేయించి ప్రజలకు మంచినీటి సరఫరా అందించాలని అన్నారు .జిల్లా కలెక్టర్ తక్షణమే మోటార్ల రిపేర్ పై అలసత్వం వహించిన అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సభావత్ చంద్రమౌళి నాయక్ , గుజ్జుల కొండలు, నకిరేకంటి సైదులు , మన్సూర్ , కోట్ల సైదులు , నాట్కో యూసుఫ్ ,అంజయ్య , రాములునాయక్ , గుజ్జుల వెంకటేశ్వర్లు , ఏడుకొండలు , లక్ష్మణ్ నాయక్ , పాపులు సిద్దయ్య , కోదండ , తిమ్మలు , వెంకటేశ్వర్లు , రషీద్ , కృష్ణ తిమ్మలు మహిళలు సైదాబీ , వీనా బాయ్ , అరుణ ,సులోచన ,పద్మ స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కనీస మద్దతు ధరలు, పత్తి నాణ్యత ప్రమాణాలు, కాపాస్ కిసాన్ యాప్ పై అవగాహన నిమిత్తం జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ మంగళవారం కలెక్టర్ చాంబర్ నందు గోడ పత్రికను ఆవిష్కరించారు.



**సూర్యాపేట అక్టోబర్ 14 వ అక్షర కలం ప్రతినిధి :**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి రైతులకి కాపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకోవడానికి పూర్తి అవగాహన కల్పించవలసినదిగా రైతులు స్లాట్ బుక్ చేసుకునే ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత ఏఈఓ లు రైతులకు యాప్ నందు స్లాట్ బుక్ చేసుకునే విధంగా తర్ఫీదు ఇవ్వాలని ధాన్యం కొనుగోలుకు సంబంధించి అన్ని కొనుగోలు కేంద్రాలకు సరిపడు ఎక్విప్మెంట్ (పరికరాలు) సమకూర్చుకోవలసినదిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు,డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, మార్కెటింగ్ కమిటీ సహాయ కార్యదర్శి ఎం వెంకట్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల సంక్షేమంకోసం యూత్ కమిటీ పాటుపడాలి

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం టౌన్ యూత్ కమిటీ ఎన్నిక

## ఖమ్మం టౌన్ యూత్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా అద్దంకి



రవి, దోమకొండ మధు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: నూతనంగా ఎన్నికైన నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం టౌన్ యూత్ కమిటీ నాయి బ్రాహ్మణుల సంక్షేమాభివృద్ధి కోసం పాటుపడాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం నగరంలోని నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్లో మంగళవారం నూతన నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం టౌన్ యూత్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఖమ్మం టౌన్ యూత్ ప్రెసిడెంట్ గా అద్దంకి రవి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా గుండ్లపల్లి నరేష్, సురభి కోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ గా జూలూరు మహేష్, జనరల్ సెక్రటరీ గా దోమకొండ మధు, సెక్రటరీ గా ఆలేటి రవితేజ, యూత్ కోశాధికారిగా జూలూరి నాగరాజు, యూత్ ప్రచార కార్యదర్శిగా యలమందల నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, నగర కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక రవాణాపై కట్టుదిట్టమైన చర్యలు

## టిజిఎండిసి మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల ప్రాజెక్టు అధికారి పి రామకృష్ణ

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14:**



జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టిజిఎండిసి మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల ప్రాజెక్టు అధికారి పి రామకృష్ణ ప్రకటనలో తెలిపారు. ఇసుక మాఫియా కొనసాగుతుందని, అధికారులు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్నారని సామాజిక మాధ్యమాలలో వస్తున్న అవాస్తవ కథనాలలో ఎలాంటి నిజం లేదని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇసుక రవాణా పారదర్శకంగా లబ్ధిదారులకు అందుతుందని, ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. అసంబద్ధమైన, అవాస్తవ ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు.

# రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ మరియు విద్యార్థులకు వ్యాస రచన పోటీలకు ఆహ్వానం.



**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్,14.**

జిల్లా ఎస్పీ శ్రీ డాక్టర్ వినీత్.అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని జిల్లా పరిధిలో గల ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి, మరియు విద్యార్థులకు వ్యాస రచన పోటీలకు సంబంందించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 న వారోత్సవాలు నిర్వహించబడుతాయని ఈ పోటీలకు విద్యార్థులతో పాటు, యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఉత్సహంగ పాల్గొనాలని అన్నారు ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 25వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 %ఇ% 8 సైజ్ ఫోటోలను పోలీస్ పిఆర్వో కు అందజేయాలన్నారు.ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు మూడనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలుఅత్యవసర సమయాల్లో పోలీసులు స్పందనప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను సైబర్ నేరాలు ఈవ్టీజింగ్,ర్యాగింగ్ మత్తు పదార్థాల సేవనం వాటి అనర్థాలు పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2024 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. ఈ నెల 25 వ తారీఖు లోపు జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయంలోని సెక్షన్ నందు ఇవ్వాల్సి వుంటుందని అన్నారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీలు పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్లైన్ వ్యాసరచన పోటీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చుఅని అన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ తేదీ లోగా సమర్పించాలని , ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది. అంతే కాకుండా జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమ తులు ప్రదానం చేయబడతాయి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా,రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని ఎస్పి సూచించారు. (డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు)

# మరికల్ కూడలిలో పరిశుభ్రం.

## - గ్రామ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి.

**అక్షర కలం/ నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్,14.**

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో మంగళవారం ఉదయం గ్రామ కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో మరికల్ ఇంద్ర గాంధీ కూడలిలో ఉన్నటువంటి చెత్తాచెదారాన్ని పరిశు భ్రంగా చేసి గ్రామంలో కూడా అన్ని కాలనీలు శుభ్రంగా ఉండే విధంగా చూడాలని కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఈ విషయమై వారు మాట్లాడుతూ మరికల్ మండల



కేంద్రంలో ప్రతి ఒక్కరు కూడా చెత్తాచెదారం బయట పాడేయకుండా గ్రామపంచాయతీ వాహనంలో వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా కాలనీవాసులు తమ కాలనీలను శుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మరికల్ మండల కేంద్రం లో కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో సమస్యలు లేకుండా అన్ని విధాలుగా సహకరించడం పై గ్రామస్తులు ఆయనను అభినందించారు.

# కంటికి రూపం.. ఇంటి దీపం.మమతకు అపురూపం.. నిండు గుండెకు ఆడపిల్లే మణిదీపం..

## - సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి విద్య నాయక్.

**అక్షర కలం/ నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్, 14**

నారాయపేట జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో "అంతర్జాతీయ బాలికా దినోత్సవం" మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కంటికి రూపం.. ఇంటి దీపం.మమతకు అపురూపం.. నిండు గుండెకు ఆడపిల్లే మణిదీపం.. అమ్మ కావాలి.. భార్య కావాలి.. సోదరి కావాలి.. మరి కూతురు ఎందుకు వద్దు..అని తెలుపుతూ బాలికల హక్కులు మరియు భద్రతపై దేశానికి విద్యార్థులే రేపటి పౌరులుగా ముందడుగులో ఉండాలని, ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి మంచి హోదాలో ఉండాలని అమ్మాయిలు ఉన్నత విద్యను అభ్యసించడానికి చాలా కష్టపడాలి పడితేనే మంచి హోదాలో ఉంటారు అని చెప్పారు. ప్రతి అమ్మాయి మంచి చదువు చదివి మంచి పేరు తెచ్చుకోవాలని ఉన్నత స్థానంలో ఉండాలని తెలిపారు. సమాజంలో స్త్రీ పాత్ర చాలా కీలకమని పెళ్లి విషయంలో గాని అన్ని ఆలోచించి ముందడుగు వేయాలని తెలిపారు. బాలలు, మహిళలు, యువత, నిరక్షరాస్యులను మభ్యపెట్టి హింసలకు గురిచేసే ప్రమాదం ఉందని ఇలాంటి వాటికి పాల్పడేవారిపై వెంబడే టోల్ ఫ్రీ




1098 నెంబర్ సంప్రదించితే తగిన చర్యలు ఉన్నాయని చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి వుండాలి అని బాల్యవివాహాలు, మూడునమ్మకలు,సైబర్ నేరాలు, బాలకార్మిక సమస్య పై అవగాహన ఇవ్వడం జరిగింది. వివాహ వయస్సు వచ్చాకనే పెండ్లిళ్లు చేసుకోవాలి, విద్యార్థులు అంకితభావంతో విద్యనభ్యసించి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు యువకుల చేతిలో మోసపోకూడదని పలు చట్టాల గురించి వివరించి తెలిపారు. విద్యార్థులకు సంబంధించిన పేసా ఆక్ట్ గురించి మరియు చైల్డ్ ప్రొహిబిషన్ ఆక్ట్ చైల్డ్ లేబర్ ఆక్ట్ , బాల్య వివాహాలు, ఉచిత విద్య కోసం 10 ప్రభుత్వ పథకాలు , సర్వ శిక్షా అభియాన్, విద్యా హక్కు, ప్రాథమిక స్థాయిలో బాలికల విద్య కోసం జాతీయ కార్యక్రమం, బేటీ బచావో, బేటీ పఢావో, మాధ్యమిక విద్య కోసం బాలికలకు ప్రోత్సాహకాల జాతీయ పథకం, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్, ఉడాన్ ప్రోగ్రామ్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ, సుకన్య సమృద్ధి యోజన, పథకాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. డిఫెన్స్ కౌన్సిల్ కే లక్ష్మీపతి గౌడ్ మరియు సీనియర్ న్యాయవాది నందు నామాజీ, చిల్డ్రన్స్ డిపార్ట్మెంట్ తిరుపతయ్య వారు మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, ఎస్సీ, ఎస్టీ ,బీసీ మూడు లక్షల ఆదాయం ఉన్నవారు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు మీ యొక్క సమస్యలకు 15100 కు ఫోన్ చేయడం వలన మీ యొక్క సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది అని ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు, అవగాహన కల్పించారు. తదుపరి న్యాయమూర్తి గారు అకస్మాత్తుగా హాస్టల్ ని సందర్శించారు ఇక్కడ అందిస్తున్న విద్యార్థులకు వసతుల గురించి గురించి ఆరాధించారు వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు, గవర్నమెంట్ తరఫున వచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులకు పెడుతున్నారా లేదా ఆరా తీశారు.అన్ని విధాల 24 హౌర్స్ అందుబాటులో ఉండి వాళ్లకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సొంత ఇంటి వాళ్ళ మాదిరి చూసుకోవాలని సిబ్బందినీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ లక్ష్మిపతి గౌడ్, సీనియర్ అడ్వకేట్ నందునమాజీ, యామిని (ప్రిన్సిపాల్), తిరుపతయ్య (డి.సి.పీ.ఓ), పోలీస్ అధికారి బాలస్వామి, అండ్ పారాలీగల్ వాలంటీర్స్ రూపిక, సమావేశము లో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

# కాలనీ సమస్యలు పరిష్కరించండి



**అక్షర కలం, ఆమనగల్లు :**

ఆమనగల్లు పట్టణంలోని 11వ వార్డులో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ కు మాజీ కౌన్సిలర్ యాదమ్మ బైకని శ్రీశైలం కాలనీ వాసులతో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాలనీలో వీధిలైట్లు వెలగక ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. వర్షాలతో అంతర్గత మురుగు కాలువలు నిండి, రోడ్లపై మురుగు పారుతోందన్నారు. దీంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ కు అందజేయడం జరిగింది. వీధి దీపాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఎలక్ట్రీషియన్ శ్రీనును మార్చాలని కమిషనర్ ను కోరడం జరిగింది. వినతి పత్రం అందజేసిన వారిలో అశోక్, వెంకటేష్, నరసింహ యాదవ్,జగదీశచారి, యాదయ్య, వెంకటయ్య, పర్వతాలు, శేఖర్,బంటి యాదవ్, రాజు, కృష్ణయ్య,రంగయ్య, వెంకటేష్, యాదయ్య,జంగయ్య, ఆరిఫ్,శేఖర్ లు ఉన్నారు.

# సంబంధిత డివిజనల్ స్థాయి పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి ..ఎస్ పి. రోహిత్ రాజ్, ఐపీఎస్

**అక్షర కలం/ భద్రాచలం**



దీపావళి పండుగ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు మేలుకొలిపేవారు సంబంధిత డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం నుండి దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలి జిల్లా ఎస్ పి , రోహిత్ రాజ్ ఐపీఎస్. ఒక ప్రకటనలో వెల్లడించారు దానికి సంబంధించిన ఇతర సమాచారం కోసం సంబంధిత డివిజనల్ స్థాయి పోలీస్ అధికారులను సంప్రదించండి అని ఆయన తెలిపారు ఎవరైనా సంబంధిత డివిజనల్ పోలీస్ అధికారుల అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలు నెలకొల్పి నట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్ట్ పద్దెనిమిది వందల ఎనభై నాలుగు మరియు పొందొమ్మిది వందల ముప్పై మూడు సవరణ రెండు వేల ఎనిమిది ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొనబడును టపాకాయల దుకాణదారులు తప్పక ఈ క్రింది నిబంధనలు పాటించాలి ట పాకాయల దుకాణాలు సంబంధిత నిర్ణయించిన ఖాళీ ప్రదేశంలో నెలకొల్పవలెను కాళీ ప్రదేశానికి సంబంధించి యన్ ఓ సి సర్టిఫికెట్ పొందుపరచాలి ఒక క్లస్టర్లో యాభై షాపులకు మించరాదు జనావాసన ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపులు ఏర్పాటు చేయరాదు అదేవిధంగా కళ్యాణ మండపాలలో మరియు సమావేశాల కేంద్రాలలో టపాకాయల దుకాణాలు నెలకొల్పరాదు. తాత్కాలిక టపాకాయల దుకాణాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించకుండా దుకాణాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. సంబంధిత అన్ని శాఖల నుండి అనుమతి పత్రాలను పొందిన తర్వాతనే దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలి దుకాణదారులు తమ సమీపంలో ఇసుక మరియు తగినంత నీటిని అందుబాటులో ఉంచుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి..ఆకోజు సునీల్ కుమార్

**అక్షర కలం /భద్రాచలం**

గత ముప్పై మూడు రోజులుగా గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు బిఆర్ఎస్ భద్రాచలం మండల కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేసింది...ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏ వర్గం సంతోషంగా లేదని కార్మికుల వారి న్యాయమైన డిమాండ్ల కోసం గత ముప్పై మూడు రోజులనుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం కార్మికుల పక్షాన ఈ ప్రభుత్వానికి ఉన్న నైతికత ఏమిటి అనేది అర్థమవుతుందని అన్నారు.. కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని మరణించిన కార్మికుల కుటుంబ సభ్యుల నుండి ఒక ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. మా పార్టీ



ప్రజా ప్రతినిధులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంపీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కి ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ కి తమ సమస్యలపై వివరించి చట్టసభల్లో వారి ద్వారా మీకు మద్దతుగా ప్రభుత్వానికి విన్నవిస్తామని తెలియజేశారు ఈ మద్దతు ప్రకటించిన వారిలో టిఆర్ఎస్ మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, బత్తుల నరసింహులు, యువజన విభాగం నాయకులు బద్ది బాబి, కొల్లిపాక శివ, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం పట్టణంలో రోజురోజుకీ అక్రమార్కులు రెచ్చిపోతున్నారు... రోడ్డు మధ్యలో బెల్ట్ షాపు.

**అక్షర కలం/ భద్రాచలం**



ఇప్పటివరకు భద్రాచలం పట్టణంలో కాలువలు ఫుట్ పాతులను ఆక్రమించుకుంటూ ఉన్నారు.భద్రాచలం ఆర్టిసి బస్టాండ్ అవుట్ గెట్ ఎదురుగా నడిరోడ్డులో పకడ్బందీగా బడ్డీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నడిరోడ్డులో ఏర్పాటుచేసిన బడ్డీ బెల్ట్ షాపుకు అడ్డాగా మారింది. ఈ బెల్ట్ షాపు పెట్టిన బడ్డీ దాదాపుగా ప్రధాన కాలువ ఫుట్పాత్ నుంచి ఇరవై అడుగులు జాతీయ రహదారి మధ్యలోకి వచ్చి ఏర్పాటు చేసినారు. భద్రాచలం పట్టణం గుండా వెళుతున్న జాతీయ రహదారి చాలా వెడల్పుగా ఉన్నప్పటికీ ఇటువంటి అక్రమార్కులు వలన రోడ్డు చిన్నగా అయిపోయి పాదాచారులు రోడ్డు మధ్యలో నడవడం వలన ప్రమాదాలు జరుగుతున్న సంఘటనలు ఇటీవల కాలంలో చూస్తున్నాము. ఈ విధంగా రోడ్డు మధ్యలో ఇటువంటి బడ్డీలు ఏర్పాటు చేయడం వలన భద్రాచలానికి వచ్చేటటువంటి యాత్రికులు వారి యొక్క వాహనాలు పార్కింగ్ చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు, వీటి వలన భద్రాచలం పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. అధికారులు స్పందించి రోడ్డు మధ్యలో బెల్ట్ షాపు కోసం మరియు ఇతర షాపులను ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకొని ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

# ఎన్ఎస్ఎస్ పీఓ లు సమాజ సేవలో విద్యార్థులను భాగస్వాములను చేయాలి కేయూ వీసీ ప్రతాప రెడ్డి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం నగరంలోని గాయత్రి డిగ్రీ కళాశాల వేదికగా కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ల సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె. ప్రతాపరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థుల్లో సామాజిక సేవ పట్ల అవగాహన పెంచడం ప్రోగ్రాం ఆఫీసర్ బాధ్యత అని గుర్తు చేశారు. ఎన్ఎస్ఎస్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు ఇప్పుడు ఎన్ ఎస్ ఎస్ తో పాటు మేరా యువ భారత్ అనుసంధానమైంది అన్నారు. మై భారత్ ఎన్ఎస్ఎస్ అనుసంధానం వల్ల ఎక్కువ మంది విద్యార్థులను భాగస్వాములను చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయాన్ని ఎన్ఎస్ఎస్ పీఓ లు అందరూ గుర్తించి ఎక్కువ మంది విద్యార్థులను సామాజిక సేవలో భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పీఓ లకు అభినందనలు తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఈసం నారాయణ మాట్లాడుతూ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్లు పెంచేందుకు యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని, ప్రతి యూనిట్ బాధ్యతగా పనిచేసి విద్యార్థులలో సామాజిక సేవ పట్ల అంకితభావంతో పనిచేయాలని తద్వారా గ్రామాలలో మరిన్ని సేవలను అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ , జిల్లా మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ , కొత్తగూడెం భద్రాద్రి జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆనంద్ బాబు , ప్రియదర్శిని డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ నవీన్ బాబు , గాయత్రీ డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ కె సునీల్ కుమార్ , డైరెక్టర్ కుటుంబరావు , ఎన్ ఎస్ ఎస్ పీఓ ఎస్ జయప్రద , వివిధ కళాశాలల పీఓ లు పాల్గొన్నారు .





# సమాజ సేవకులు గాలెంక విజయ్ కుమార్ ఇందిర దంపతులకు విశిష్ట గౌరవ డాక్టరేట్ అవార్డ్



నాంపల్లి అక్టోబర్ 14 అక్షర కలం ప్రతినిధి :

నల్గొండ జిల్లా నాంపల్లి మండలానికి చెందిన గాలెంక విజయ్ కుమార్ ఇందిర దంపతులు సాధారణ జీవితం గడుపుతూ ఉన్న దాంట్లో పది మందికి పంచుతూ.. మహిళల అభివృద్ధి శ్రేయస్సు కోసం సేవలు చేస్తూ గాలెఃక విజయ్ కుమార్ పత్రికా విలేకరిగా 25 సంవత్సరాలుగా సేవ చేస్తూ, మునుగోడు నియోజకవర్గంలోని స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడుసార్లు పోటీ చేయడం , ఉమ్మడి నల్లగొండ జిల్లా స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయడం రాజకీయ,విద్యా, సామాజిక, దైవ సేవ,యువత కోసం, వయోవృద్ధులకు, వితంతువులకు చేయూత, రైతులకు అవగాహన సదస్సులు, రక్తదాన శిబిరాలు, పల్స్ పోలియో, మొక్కలు నాటే కార్యక్రమం, రాత్రి బడులు, నెహ్రు యువ కేంద్రం ద్వారా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ మండల స్థాయి అవార్డు జిల్లా స్థాయి అవార్డు రాష్ట్ర స్థాయి అవార్డు అందుకోవడం జరిగింది అన్నారు , పేద నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం సేవ కార్యక్రమాలు నిర్వహిస్తాం అన్నారు విజయ్ కుమార్ ఇందిర ఇద్దరు దంపతులు విభిన్న రంగాల్లో సేవలు చేస్తూ అంచెలు అంచెలుగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సమాజ సేవకులు గాలెంక విజయ్ కుమార్ ఇందిర దంపతులను గుర్తించిన న్యూ ఢిల్లీలోని మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ యూనివర్సిటీ వారు విశిష్ట గౌరవ డాక్టరేట్ అవార్డ్ ను ప్రధానం చేశారు. న్యూ ఢిల్లీలోని ది క్యాస్టెల్ ఆఫ్ ఆర్ట్ థియేటర్ లో నిర్వహించిన గౌరవ డాక్టరేట్ అవార్డ్ ప్రధానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని 18 రాష్ట్రాల నుంచి వివిధ రంగాల్లో ప్రతిభను కనబరిచిన వారికి అవార్డ్ లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డైరెక్టర్ సుస్మితా దేవ్ మాట్లాడుతూ ఈ రోజుల్లో సొంత లాభం తప్ప ఇతరులకు సేవ చేయాలనే వారు కనపడటం లేదన్నారు. ఒకవేళ కనిపించిన ఎవరో ఒకరు కానీ దానికి విరుద్ధంగా ఒకే కుటుంబంలోని (భార్య భర్త) దంపతులు ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ముందుకు వెళ్తూ నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా నాంపల్లి మండలానికి చెందిన గాలెంక విజయ్ కుమార్ ఇందిర దంపతులను అభినందించారు. రానున్న రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇంకా ముందుకు వెళ్తూ మరెన్నో అవార్డులు అందుకోవాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ గాలెంక ఇందిర మాట్లాడుతూ స్త్రీ నిధి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలుగా మహిళా అభివృద్ధి కోసం మహిళా సంఘాల నుండి ఒక్కో సభ్యురాలు స్వశక్తితో ఎదగడం కుటుంబ అభివృద్ధి పిల్లలు చదువుకై కృషి చేస్తారన్నారు మహిళలు వ్యాపారాలలో ముందుకు రావాలన్నారు అభివృద్ధి చెందితే దేశ అభివృద్ధి చెందుతుందని డాక్టర్ గాలెంక ఇందిర అన్నారు. గత 17 సంవత్సరాలుగా నిరంతరం సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ. మహిళా సంఘాలను ఆర్థికంగా స్వాలంబన చెందేందుకు కృషి చేస్తూ, అవగాహన సదస్సులు నిర్వహిస్తూ. ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా నేనున్నానంటూ వారికి భరోసా కల్పిస్తున్నందుకు గాను 2023లో ఐకాన్ ఉమెన్ అవార్డును అందుకోవడం జరిగిందని, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తెలంగాణ ఉత్తమ మహిళా అవార్డును అందించిందని, తన సేవలు గుర్తించిన నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బెస్ట్ ఫర్ పర్ఫామెన్స్ అవార్డు అందజేయడం జరిగింది అభినందించారన్నారు. గౌరవ డాక్టరేట్ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందన్నారు.

# పిఎం ధన్ ధాన్య వ్యవసాయ పథకం నారాయణపేట జిల్లాకి వరం-జేజమ్మ కృషి ఫలితమే - బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి

అక్షర కలం/ నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్,14.



రైతు కుటుంబంలో పుట్టి, మెట్టినింట జయహో జేజమ్మ అనిపించుకున్న మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ గారు రైతుల పక్షాన నిలిచి,భూమి ఫలిస్తే రైతు నిలుస్తాడు, రైతు నిలిస్తే సమాజం వెలుగుతుందని నమ్మిన నేతలు మన ఆదర్శ నాయకులు శ్రీమతి జేజమ్మ , ప్రధానమంత్రి నరేంద్రమోదీ నారాయణపేట జిల్లాను వ్యవసాయ రంగంలో ఆస్పిరేషనల్ జోన్ గా ప్రకటించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి ..ప్రతిపక్ష నేతగా, ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా డీకే అరుణమ్మ ఆర్డీఎస్, నెట్టెంపాడు వంటి భారీ సాగునీటి ప్రాజెక్టుల కోసం పోరుబాటను, పాదయాత్రలను ఎంచుకున్న విషయం ప్రతి ఒక్కరికీ తెలిసిందే. ఈరోజు నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం కింద సాగునీరు పొందుతున్న ప్రతి రైతు సామాజిక హోదాను పెంచిన నేతల్లో డీకే అరుణమ్మ గారు అగ్రగణ్యురాలిగా నిలుస్తారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

# పోలీస్ అధికారులకు ప్రతిభ పురస్కారాలు..

పతకాలు సాధించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

2024 -25 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం మరియు నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీసు సేవా పతకాలలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అందించిన అత్యుత్తమ సేవలకు గాను పలువురు పోలీస్ సిబ్బందికి పతకాలు లభించాయి. పతకాలు పొందిన వారిలో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు,తో పాటు పోలీస్ సిబ్బంది వున్నారు. మహోన్నత సేవ పతకం (01) ఉత్తమ సేవ పతకం (05) సేవ పతకం (64) ఉత్కృష్ట పతకాలు (12) సాధించారు. ఈ నేపథ్యంలో మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా 82 మంది పోలీస్ సిబ్బందికి పతకాలు అందజేసి అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐ కామరాజు పాల్గొన్నారు.



# బుద్ధవనములో ఘనంగా దమ్మ విజయ వేడుకలు





## బౌద్ధం మతం కాదు...జీవన విధానాన్ని తెలిపే దమ్మ మార్గం ..... ప్రొఫెసర్ మహేష్ దియోకర్

అక్షర కలం నాగార్జున సాగర్ ప్రతినిధి....

నాగార్జునసాగర్ అక్టోబర్ 14. బౌద్ధం ఒక మతం కాదని అది జీవన విధానం తెలిపే ఒక దమ్మ మార్గమని పూణే యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మహేష్ దియోకర్ అన్నారు.మంగళవారం నాగార్జునసాగర్ లోని బుద్ధ వనములో దమ్మ విజయ వేడుకలను బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధ వనములోని బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించి వందనం సమర్పించిన అనంతరం మహాస్థూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్ఞాన జ్యోతిని వెలిగించారు. అనం తరం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రొఫెసర్ మహేష్ థియేటర్ మాట్లాడుతూ బుద్ధుని దమ్మచక్ర ప్రవర్తన సారాంశాన్ని విస్తరిస్తూ అశోకుడు బౌద్ధాన్ని స్వీకరించిన రోజుని దమ్మ విజయముగా చెప్పబడుతు oదన్నారు. ఇదే రోజున డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ బుద్ధుని బోధనలకు అమితంగా ఆకర్షితులై బౌద్ధాన్ని స్వీకరించారని అన్నారు. బౌద్ధ ధమ్మము లో సమత మమత సహోదర తత్వం, విరాసిల్లిందన్నారు. ఆనాడు పాలి భాషలో అనేక ధమ్మ శాసనాలను ప్రపంచ నలుమూలల అశోక చక్రవర్తి విస్తరింపజేసి ప్రపంచం అంతట దమ్మ లిపి శాసనాల రూపంలో బుద్ధ దమ్మ సారాంశాన్ని వ్యాప్తి చేశారన్నారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అసమానతలను రూపుమాపడానికి మనిషిలో ప్రేమ కరుణలను,సద్గుణాన్ని సాధించడానికి, సమానత్వాన్ని కలిగించడం కోసం బుద్ధ దమ్మ మే మార్గమని చాటారన్నారు. ఇలాంటి మహోత్సవాలు స్వీకరించిన సర్వాన్ని ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఉందన్నారు. వీటన్నిటికీ బుద్ధవనం కేంద్రంగా నిలుస్తుందని ఆకాంక్షించారు. బుద్ధ వనంలో బుద్ధుని బోధనలను తెలియజేసేలా ఒక విద్యా కేంద్రం ఏర్పాటు చేయాలని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య కు సూచించారు. అనంతరం మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ బుద్ధవనం తెలంగాణకు ల్యాండ్ మార్కుగా నిలుస్తుంది అనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రశాంతతకు,దమ్మానికి, జ్ఞానానికి, ప్రేరణకు మారుపేరుగా బుద్ధవనం నిలుస్తుంది అన్నారు. బుద్ధిష్టు స్టడీస్ లో సర్టిఫికేషన్ విద్యను అందించే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా బుద్ధుని బోధనలు, బుద్ధుని దమ్మసారం బుద్ధవనం కేంద్రంగా ప్రచారం జరగాలని రాబోయే 10 నుండి 15 సంవత్సరాలలో బుద్ధవనం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. బుద్ధ వనములో విద్యా కేంద్రానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం హైదరాబాద్ రెడ్డి మహిళా కళాశాల కార్యదర్శి ముత్యం రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో బుద్ధ వనంలో బౌద్ధ అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నాయన్నారు. దేశ భవిష్యత్తుకు యువతే ప్రధానమని బౌద్ధ దమ్మ ఆవశ్యకతను యువత తెలుసు కోవాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ బుద్ధ ధమ్మం తెలంగాణలో ఎలా ప్రవేశించింది వివరించారు. బుద్ధవనాన్ని మరింతగా అభివృద్ధి పరిచేందుకు కృషి జరుగు తుందని ఇప్పటికే డిజిటల్ మ్యూజియాన్ని ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత, బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర, నల్గొండ జిల్లా టూరిజం అధికారి శివాజీ, బుద్ధవనం అర్బ్ %c% ప్రమోషన్స్ మేనేజర్ శ్యామ్ సుందర్ రావు, బౌద్ధ అభిమానులు, బీసీ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చారిత్రిక సభకు సన్నద్ధం కండి

గ్రామ గ్రామాన ప్రచారం

భారీ జన సమీకరణ

బి.సి. రిజర్వేషన్లపై దొంగాట తగదు

సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

అక్షర కలం / ఖమ్మం ప్రతినిధి:





ఖమ్మం: భారత కమ్యూనిస్టుపార్టీ సి.పి.ఐ శత వసంత ఉత్సవాల ముగింపు సందర్భంగా డిసెంబర్ 26న జరిగే చారిత్రక సభకు పార్టీశ్రేణులను సన్నద్ధం చేయాలని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఖమ్మం బహిరంగసభ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచి పోనున్నదని ఆయన తెలిపారు. సి.పి. ఐ జిల్లా కార్యవర్గసమావేశం మంగళవారం స్థానిక గిరిప్రసాద్భవన్లో జరిగింది. కర్నాటి భానుప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో కమ్యూనిస్టుపార్టీకి ఒక ప్రత్యేక స్థానం ఉందని స్వాతంత్ర ఉద్యమం సందర్భంగా సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునిచ్చిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టుపార్టీ మాత్రమేనన్నారు. స్వాతంత్ర్య అనంతరం భారతదేశంలో నడిబొడ్డున స్వంతంత్ర రాజ్యాగా ప్రకటించుకున్న నిజాం రాజరికాన్ని కూలదోసి రాజ్యాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు మహత్తర తెలంగాణ పోరాటాన్ని నిర్వహించింది కూడా కమ్యూనిస్టులేనని సాంబశివరావు తెలిపారు. స్వాతంత్ర్య అనంతరం ప్రజల హక్కుల కోసం, సంక్షేమం కోసం బహుముఖ పోరాటాలు నిర్వహించి పోరాట విజయాలను సాధించిందని, భూమి విలువలు గుర్తించి దున్నేవానికి భూమిదక్కాలని చారిత్రక పోరాటాలు నిర్వహించిందన్నారు. 100 పోరాట చరిత్రను, త్యాగాలను నేటి తరానికి తెలియజేసేందుకు శత వసంత సంబరాల ముగింపు వేడుకలను ఖమ్మంలో అత్యంత ఘనంగా నిర్వహించాలని సి.పి.ఐ నిర్ణయించిందన్నారు. లక్షలాది మందితో బహిరంగసభ జరుగుతుందని ఈ సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరుకానున్నారని సాంబశివరావు తెలిపారు. బహిరంగసభ, ప్రదర్శనకు సంబంధించి గ్రామగ్రామాన ఇంటింటికీ ప్రచారం నిర్వహించాలని ఆయన కోరారు. బహిరంగసభను పురస్కరించుకొని సభలు, సమావేశాలు, సెమినార్లు నిర్వహించడంతోపాటు ప్రత్యేక కళారూపాలను రూపొందించాలని ఆయన కోరారు. పార్టీ వందేళ్ళ చరిత్ర సమకాలీన రాజకీయాలు, ఆర్థిక, సామాజిక పరిస్థితులను వివరిస్తూ ప్రచారం నిర్వహించాలన్నారు.

### బి.సి. రిజర్వేషన్లపై దొంగాట

రాష్ట్రంలో బి.సి. రిజర్వేషన్ల కొన్ని రాజకీయ పార్టీలు దొంగాట ఆడుతున్నాయని సాంబశివరావు ఆరోపించారు. మద్దతు ప్రకటిస్తూనే మరోపక్క రిజర్వేషన్లను అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన తెలిపారు. బి.సి. రిజర్వేషన్ల అమలుకు సి.పి.ఐ కట్టుబడి ఉన్నదని బి.సి.లకు 42 శాతం అమలుకోసం జరిగే పోరాటాలకు సి.పి.ఐ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని ఆయన తెలిపారు. బీజేపీ బి.సి. వ్యతిరేకిగా చరిత్రలో నిలిచి పోతుందన్నారు. 18 మాసాలుగా ఉద్యోగ విరమణ చేసిన వారికి రావల్సిన ఆర్థిక మొత్తాలను ప్రభుత్వం అందించడం లేదని తక్షణం అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పెన్షనర్లు చేపట్టే ఆందోళనకు సి.పి.ఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. ఈ సమావేశంలో సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# కార్యకర్తల అభిప్రాయం మేరకే జిల్లా అధ్యక్షుల ఎంపిక....

ఏఐసిసి పరిశీలకులు ఎమ్మెల్సీ మునిస్వామి

నారాయణపేట జిల్లా ప్రతినిధి , అక్టోబర్ 14.





నారాయణపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ఎంపిక ప్రక్రియలో భాగంగా ఏఐసిసి.పరిశీలకులు ఎమ్మెల్సీ నారాయణ స్వామి ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి నారాయణపేట జిల్లా లోని, మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ లోని నర్వ మండలంలో సంబంధించిన సీనియర్ నాయకులతో నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులకై.ప్రశాంత్ కుమార్ రెడ్డిఆధ్వర్యంలో ఈ యొక్క సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది..ఇట్టి సమావేశంలో ఏఐసీసీ పరిశీలకుడు మాట్లాడుతూ., "సంఘటన సృజన్ అభియాన్" కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకొని దాని ఆధారంగా కొత్త డీసీసీ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలుపడం జరిగింది.అలాగే జిల్లా స్థాయిలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో ప్రత్యక్షంగా సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకొని ఈనెల 22న ఏఐసీసీకి నివేదిక అందజేస్తామని పేర్కొన్నారు.జిల్లాలో మూడు రోజులపాటు తాను ఉండి కార్యకర్తల అభిప్రాయాలను స్వయంగా సేకరిస్తానని తెలపడం జరిగింది.నారాయణపేట జిల్లా డిసిసి ఎన్నికల్లో ఆరుగురిని అభ్యర్థులుగా పోటీ చేయుటకు అవకాశం కల్పిస్తామని, గ్రామీణ ప్రాంతాల వరకు వెళ్లి ప్రతి వర్గం కార్యకర్తల అభిప్రాయాలను సేకరిస్తామని చెప్పారు.ముఖ్యంగా మహబూబ్‌నగర్ మరియు నారాయణపేట జిల్లాలకు తాను ఏఐసీసీ ఇంచార్జిగా నియమించబడ్డానని వివరించారు.రాహుల్ గాంధీ పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను లోతుగా తెలుసుకొని కాంగ్రెస్ పార్టీని బలపరిచే దిశగా నిర్ణయాత్మక చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు.డిసిసి అధ్యక్షుల ఎంపికలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తామని, ఎవరి అభిప్రాయం కూడా విస్మరించబడదని ఆయన హామీ ఇచ్చారు.ఈరోజు నుండి అధ్యక్ష పదవికి ఆశావహుల పేర్లు స్వీకరణ ప్రారంభమవుతుందని అన్నారు.బి ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి మాట్లాడుతూ...పార్టీ పునర్నిర్మాణ దిశగా ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన అడుగు అని బినారాయణ స్వామి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు తప్పకుండా పదవులు ఒక్క కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమన్నారు.జిల్లా డిసిసి అధ్యక్షులైనకె.ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.., "నేను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నారాయణపేట జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం మా కార్యకర్తల కృషికి నిదర్శనం. అన్నారు.ప్రజల ఆశయాలు నెరవేర్చే దిశగా మనం అందరం కలిసి ముందుకు సాగుదాం. అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సిద్ధార్థ రెడ్డి ,మక్తల్ నాయకులు బాలకృష్ణారెడ్డి , మక్తల్ నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి నాయకులు జగన్మోహన్ రెడ్డి రవీందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి వివేకర్ధన్ రెడ్డి శరణప్ప వివిధ గ్రామాలసీనియర్ నాయకులుకార్యకర్తలు పాల్గొనడం జరిగింది..

# యూకే పర్యటనలో ఉన్న తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన భారతీయులు..



**అక్షర కలం /ప్రతినిధి :**

అధికారిక కార్యక్రమాల్లో భాగంగా యూకే(%ఖఖ%) దేశ పర్యటనలో ఉన్న తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి, తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ లను అక్కడ నివసిస్తున్న భారతీయులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ , శాసన సభ స్పీకర్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ గార్లను ఘనంగా వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కత్తి వెంకట్ రెడ్డి -పావని రెడ్డి ,గంట్లా రాం భూపాల్ రెడ్డి ( పాదురి ఇంద్రసేనా రెడ్డి గారి అల్లుడు) , కొండేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14:**

జిల్లాలో జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి జాతీయ రహదారి విస్తరణలో ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేసి, ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుండ్రాంపల్లి లో యువతి అదృశ్యం

**చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి**



నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన ఒక యువతి అదృశ్యం అయ్యింది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బస్సు రేణుకా (24) అనే యువతి %వీ.నాఎ% పూర్తి చేసి పోటీ పరీక్షలకు సిద్ధమవుతోంది. ఈ నెల 4వ తేదీన సాయంత్రం 5.30 గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని , గత పది రోజులు గా కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికినా ఆమెకు సంబంధించిన సమాచారం లభించకపోవడంతో తండ్రి బుస్సు యాదయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు .

# విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమములు

**అక్షర కలం, ప్రతినిధి**

మినిస్ట్ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ( భారతదేశ ప్రభుత్వపు మంత్రిత్వ శాఖ వారు అమలు చేస్తున్న ప్రధాన మంత్రి సూర్య మరీ ముష్టి బిజిలీ యోజన పథకం పైన తెలంగాణ పునరుద్ధరణీయ ఇందన వనరుల అభివృద్ధి సంస్థ (టిజి రెడ్కో) నల్లగొండ వారి ఆద్వర్యములో తేది: 14.10.2025 నాడు సూర్యపేట జిల్లా కేంద్రములో పౌర విద్యుత్ యొక్క ప్రాముఖ్యత ఉద్దేశించి విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమములు నిర్వహించినారు అది విధముగా ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముస్తె బిజిలీ యోజన పథకం క్రింద సొంత గృహం కలిగి అర్హత కలిగిన రూఫ్ టాప్ స్థలం ఉన్న అన్నీ గృహ వినియోగదారులు, వ్యక్తిగత ఇళ్ళు, అపార్ట్మెంట్లు, గ్రూపు హౌసింగ్ సొసైటీలు ఇట్టి పథకాన్ని సాధ్వినియోగం చేసుకొని తగిన ప్రభుత్వ రాయితీ పొందవచ్చును. ఈ పకానికి తక్కువ వడ్డీకి బ్యాంక్ ఋణాలు అందిస్తున్నాయి. ఈ పథకం కోసం వినియోగదారులు వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోగలరు అని తెలియజేయడం జరిగినది మరియు సూర్యపేట జిల్లా కేంద్రములో వివిధ సెంటర్లలో బ్యానర్లు ఏర్పాటు చేయడం జరిగినది అని టిజి రెడ్కో నల్లగొండ జిల్లా మేనేజర్ బి. సంతోష్ కుమార్ గారు తెలియజేసినారు మరియు ఈ కార్యక్రమానికి టిజి రెడ్కో నల్లగొండ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది




# ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి సహకరించాలి





## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ, అక్టోబర్ 14 (అక్షర కలం) ప్రతినిధి :**



మంగళవారం ఆమె కనగల్ మండలం, దోరేపల్లి లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దొరేపల్లి కొనుగోలు కేంద్రానికి పెద్ద మొత్తంలో దాన్యం వచ్చేందుకు అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రానికి విశాలమైన స్థలాన్ని చూడాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు వారి కళ్ళంలోనే ధాన్యాన్ని ఆరబెట్టి ఎలాంటి తాలు, తరుగు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, తద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని కోరారు.రైతులు అకాల వర్షాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వర్ష సూచన ఉన్నందున ప్రతిరోజు ధాన్యంపై టార్పాలిన్ లు కప్పి ఉంచాలని తెలిపారు.తగినంత తేమశాతం వచ్చిన తర్వాతనే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.నిర్వాహకులు ప్రతిరోజు తేమ శాతం వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే సీరియల్ నెంబర్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, తేమ ఎక్కువగా లేకుండా ధాన్యాన్ని కొనాలని నిర్వాహకులకు సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆ ర్డిఓ శేఖర్ రెడ్డి ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, తహసిల్దార్ పద్మ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఎస్ జీఎఫ్ పోటీలు



**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్,14.**

ఎస్ జీఎఫ్ అండర్ 14 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు మరికల్ మండల కేంద్రంలోని మంగళవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి విద్యార్థులు మరియు పీడీ లు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ జిహెచ్ఎం నాగరత్నమ్మ మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కరిముల్లా, జిహెచ్ఎం విజయ కృష్ణ , ఎస్ జీఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, నారాయణపేట టీఎస్ అధ్యక్షుడు వెంకటప్ప, వెంకటేష్ శెట్టి, పీడీలు శ్రీనాథ్, రవికుమార్, వెంకటేష్, జ్యోతి అఖిలపక్ష నాయకులు పాల్గొనారు.

# జాతీయ వాలీబాల్ ప్లేయర్ పుల్లారి అనన్య శ్రీ ను అభినందించిన సిఎం. రేవంత్ రెడ్డి.



**అక్షర కలం /నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14**

మక్తల్ ప్రాంతానికి చెందిన జాతీయ వాలీబాల్ ప్లేయర్ పుల్లారి అనన్య శ్రీ ను ముఖ్యమంత్రి రేవంత్ అభినందించారు.మంగళవారం జూబ్లీహిల్స్ లో ఆయన నివాసంలో క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అనన్య సాధించిన సీనియర్ నేషనల్ గోల్డ్ మెడల్,ఎఫ్.ఐ.ఎస్.యూ వరల్డ్ యూనివర్సిటీ మెడల్ ఇతర స్థాయిలో సాధించిన మెడల్స్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చూపించారు.ఈ సందర్భంగా అనన్యను ముఖ్యమంత్రి అభినందించి శాలువాతో సత్కరించారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ తో పాటు తల్లిదండ్రులు పుల్లారి ఆనంద్,వరలక్ష్మి, సోదరుడు ఆదిత్య సౌర్య తదితరులు పాల్గొన్నారు.

## బీసి రిజర్వేషన్ సాధన సమితి కి మద్దతు : బహదూర్ సింగ్

**చిట్యాల : (అక్టోబర్ 14) అక్షర కలం, ప్రతినిధి**



అన్ని రంగాల్లో 42% రిజర్వేషన్ అమలు చేసేందుకు బీసి పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఏర్పాటైన బీసి రిజర్వేషన్ సాధన సమితి కి 'సిక్లీగర్ రిజర్వేషన్ పోరాట సమితి'(ఉమ్మడి ఆంధ్రప్రదేశ్) వ్యవస్థాపక అధ్యక్ష సాధకులు సర్దార్ బహదూర్ సింగ్ సిక్లీగర్ మద్దతు ప్రకటిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా బహదూర్ సింగ్ మాట్లాడుతూ బీసి సమాజ అభివృద్ధి కొరకు బీసిలందరు పార్టీలకు అతీతంగా కలిసి ఐక్యమత్యం గా బీసి రిజర్వేషన్ సాధన సమితి వేదికపై పోరాటం చేయాలని అన్నారు. 42% రిజర్వేషన్ సాధిస్తే బీసిలకు భవిషత్తులో బీసి రాజ్య పాలన సాధించవచ్చు అని అన్నారు అన్ని రంగాల్లో బీసీలు అభివృద్ధి చెందే వరకు ప్రతి ఒక్క బీసీ పౌరుడు పోరాటం చేయాలని అన్నారు

# 70 శాతానికి పైగా ప్రతి సబ్జెక్టు లో మార్కులు సాధించేలా సిబ్బంది ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట అక్టోబర్ 14 (అక్షర కలం) ప్రతినిధి :**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కలెక్టర్ వి సి హాల్ లో మంగళవారం సంక్షేమ అధికారులు,విద్యా శాఖ, కేజీబివి ప్రత్యేక అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. రెసిడెన్సీ యల్ , కేజీబివి పాఠశాల కళాశాలలో ఇక నుండి ఆకస్మిక తనిఖీ చేపట్టినపుడు ఎవరైనా విధుల్లో లేకపోతే చర్యలు తీసుకోవటం జరుగుతుందని,సిబ్బంది సమయ పాలన పాటించాలని ,సిబ్బంది హాజరు వివరాలు,విద్యార్థుల హాజరు వివరాలు ప్రతి రోజు నివేదిక ఇవ్వాలని సూచించారు.అధికారులు పాఠశాలలకు వచ్చే గ్రుడ్లు, పాలు, చికెన్, వంట సామాగ్రి సమయానికి చేరిందా లేదా తెలుసుకోవాలని, భోజనం ఎలా ఉంటుందో పరిశీలించాలని,అలాగే కాంట్రాక్టర్ నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి కి ఆర్ బి ఎస్ కే వైద్యులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ కార్డు తయారు చేసేలా చూడాలని స్పష్టం చేశారు.కేజీబివి లలో ఎక్కడైనా అవసరం ఉంటే త్రాగునీరు, టాయిలెట్స్, ట్యాప్స్,సీలింగ్ ప్యాన్స్,లైట్స్ లాంటి వాటికి మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకి మెరుగైన సౌకర్యాలు కల్పించి, ఆరోగ్యం బాగుండేలా చూసి, నాణ్యమైన భోజనం అందించి , వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి మంచి ఫలితాలు సాధించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశానికి ఎస్ టి ఎస్ సి, బి సి, మైనార్టీ సంక్షేమ అధికారులు శంకర్, దయానంద రాణి, నరసింహారావు, శ్రీనివాస్ నాయక్,డి ఈ ఓ అశోక్, జి సి డి ఓ పూలన్,టి జీ ఈ డబ్ల్యూ ఐ సి డి ఈ రమేష్,డి సి ఓ లు,కేజీబివి ప్రత్యేక అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# హనుమాన్ శక్తి జాగరణ సమితి ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష వాల్ పోస్టర్స్ విడుదల

**నాంపల్లి అక్టోబర్ 14 అక్షర కలం ప్రతినిధి :**

ఈరోజు నాంపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానంలో హనుమాన్ శక్తి జాగరణ సమితి జాతీయ అధ్యక్షులు మద్దిమడుగు పీఠాధిపతి శ్రీశ్రీ కేతావత్ జయరాం గురుస్వామి గారి ఆదేశాల మేరకు హనుమాన్ దీక్ష మద్దిమడుగు వాల్ పోస్టర్స్ హనుమాన్ శక్తి జాగరణ సమితి యువజన విభాగం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పానగంటి మహేష్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా పానగంటి మహేష్ గౌడ్ గురుస్వామి మాట్లాడుతూ ఈనెల 23-10-2025 గురువారం నుండి 26-102025ఆదివారం వరకు హనుమాన్ దీక్ష పీఠాధిపతి శ్రీ శ్రీ కేతావత్ జయరాం గురుస్వామి వారి కరకమలముల మీదగా మాలధారణ జరుగును కావున మండలంలోని అన్ని గ్రామాలలో అధిక సంఖ్యలో హనుమాన్ దీక్ష సేకరించి హిందూ ధర్మాన్ని హిందువుల ఐక్యతను చాటి చూపాలని ఆయన అన్నారు కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోట రఘునందన్ , ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి ఆనంద్, అయ్యప్ప గురుస్వామి గోలి కృష్ణ ,హనుమాన్ శక్తి జాగరణ సమితి అధ్యక్షులు కర్నాటి గోవర్ధన్, పట్టణ మాజీ ఉప సర్పంచ్ సంగెం గణేష్, పోలోజు వెంకట చారి, బచ్చనబోయిన శంకర్, గుర్రం శ్రీరాములు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955